

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 21, ఆగస్టు 2026 — 16 పేజీలు

అసలే శ్రావణమాసం..

ఆపై ధరల దెబ్బ

చేదెక్కిన చెక్కెర.. కొండెక్కిన కొబ్బరికాయలు..

ఊరిస్తున్న ఉల్లి నెలరోజుల్లోనే నిత్యావసరాల ధరలకు రెక్కలు

పూజా సామగ్రి నుంచి వంటింటి సరుకుల వరకు భగ్గుమంటున్న రేట్లు

అదును చూసి ధరలు పెంచుతున్న వ్యాపారులు, దళారులపై ఆరోపణలు

పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెరుగుతున్న ఆర్థిక భారం

ధరల నియంత్రణపై ప్రభుత్వాల నిర్లక్ష్యమంటూ వినియోగదారుల ఆవేదన

2లో



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: అసలే శ్రావణమాసం.. పూజలు, వ్రతాలు, నోములతో ప్రతి ఇంటా ఆధ్యాత్మిక సందడి. ఈ సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కసారిగా భగ్గుమనడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల బతుకులు మరింత భారంగా మారాయి. నిన్నటి వరకు అందుబాటులో ఉన్న చెక్కెర చేదెక్కగా.. రూ.20లకే దొరికిన కొబ్బరికాయలు కొండెక్కాయి. వంటింటి ప్రధాన అవసరమైన ఉల్లిగడ్డ ధర కూడా ఒక్కసారిగా పెరగడంతో సామాన్యుడు మార్కెట్‌కు వెళ్లాలంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది. వర్షాభావ పరిస్థితులు, మార్కెట్‌కు ఇంకా పూర్తిస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు రాకపోవడం వంటి కారణాలను చూపుతూ వ్యాపారులు ధరలు పెంచుతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

వరాలిచ్చే దేవత వరలక్ష్మీ

శుభాలు కలగాలని వ్రతాల నిర్వహణ

స్కాంద పురాణంలో వరలక్ష్మీ వ్రతం గురించి పరమేశ్వరుడు వివరించిన వైనం

ప్రత్యేకతను సంతరించుకున్న వరలక్ష్మీ : నేడు వరలక్ష్మీ వ్రతం

వ్రతాల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్న మహిళలు

2లో

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:
శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా మహిళలు ఈ వ్రతాలను ఆచరిస్తారు. గృహాలను శుభ్రంగా నీటితో కడిగి ఉదయాన్నే తలంటి స్నానాలను ఆచరించి వ్రతానికి కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేసుకుని భక్తిశ్రద్ధలతో వ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వరలక్ష్మీ దేవత విష్ణుమూర్తి భార్య. హిందూ మత ప్రకారం ఈ పండుగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచు కుంటారు. మంచి భర్త రావాలని అమ్మాయిలు కూడా వరలక్ష్మీ దేవతను పూజిస్తారు. దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు తోపాటు సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి లభిస్తుందని నమ్మకం.



ఫీజు బకాయిలపై



బీజేపీ లడాయి..!

విద్యార్థులతో భారీ స్టూడెంట్ మార్చ్

విద్యార్థులు ఎదురు చూస్తున్నారని రామచందర్‌రావు ఆరోపణ

రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్న

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శ

గీతాభవన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతో కీలకమని, అలాంటి విద్యార్థుల హక్కుగా రావాల్సిన బకాయిలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా విద్యార్థులకు అందాల్సిన బకాయిలను పూర్తిస్థాయిలో ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.

2లో



జగిత్యాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆగస్టు 21, 2026న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు.

2లో

మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

మహిళా సంఘాల సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు

బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించిన కలెక్టర్

మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

బోయిన్ పల్లి ప్రభాత వార్త మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మహిళా సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు.



2లో

ఫీజు బకాయిలపై బీజేపీ లడాయి..!

విద్యార్థులతో భారీ స్టూడెంట్ మార్చ్
విద్యార్థులు ఎదురుచూస్తున్నారని రామచందర్‌రావు ఆరోపణ
రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని ప్ర శ్న
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శ
గీతాభవన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతో కీలకమని, అలాంటి విద్యార్థుల హక్కుగా రావాల్సిన బకాయిలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా విద్యార్థులకు అందాల్సిన బకాయిలను పూర్తిస్థాయిలో ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లో ‘ఫీజుల బకాయి–బీజేపీ లడాయి పేరిట భారీ స్టూడెంట్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని గీతాభవన్ నుంచి కలెక్టరేట్ వరకు విద్యార్థులు, యువకులు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ మార్చ్‌కు యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. విద్యార్థుల చదువులకు ప్రభుత్వం అండగా నిలవాలని, పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ మొత్తాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గీతాభవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నగరంలోని ప్రధాన ప్రాంతాల గుండా కలెక్టరేట్‌కు చేరింది. భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడంతో నగరంలో కొద్దిసేపు ఉద్యమ వాతావరణం కనిపించింది.

విద్యార్థులపై చిన్నచూపు ఎందుకు..?

స్టూడెంట్ మార్చ్‌ను ఉద్దేశించి రామచందర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వారి ఉన్నత విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వాలు కల్పించే భరోసా అని పేర్కొన్నారు. అలాంటి కీలకమైన పథకాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఫీజులు చెల్లించలేక కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం వాటి అమలుపై స్పష్టత లేకుండా పోయిందని విమర్శించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి గురించి గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. రెండేళ్లు గడుస్తున్నా విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని నిలదీశారు. చదువును కొనసాగించాలంటే ఫీజులు చెల్లించాల్సిందేనని, ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. పెండింగ్ బకాయిల కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెరుగుతోందని పేర్కొన్నారు.



హామీలు మాటలకే పరిమితమా..?

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు, ప్రస్తుతం ప్రభుత్వ పనితీరుకు పొంతన లేదని రామచందర్‌రావు విమర్శించారు. యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు, సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు విద్యార్థుల ప్రధాన సమస్యలపై సరైన స్పందన ఇవ్వడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో విద్యార్థులు ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు. కేవలం ప్రకటనలు, హామీలతో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావని, పెండింగ్ బకాయిలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై బీజేపీ రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకుంటున్న పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఫీజు బకాయిలను విడుదల చేయడంలో మరింత జాప్యం జరిగితే వేలాది మంది విద్యార్థుల చదువుపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు

ఫీజుల బకాయి–బీజేపీ లడాయి పేరుతో బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రామచందర్‌రావు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి బకాయిల విడుదలకు చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళన ఆగదని హెచ్చరించారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీజేపీ, బీజేవైఎం మరింత ఉధృతంగా పోరాడతాయని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ఉద్యమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.

భవిష్యత్తులో బీజేపీదే అధికారం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ మరింత బలపడుతుందని, ప్రజల మద్దతుతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థులు, యువత, పేద వర్గాల సమస్యలపై బీజేపీ ఎప్పటికప్పుడు స్పందిస్తుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల అంశాన్ని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మరోసారి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీజేపీ నాయకులు, బీజేవైఎం జిల్లా నాయకులు, విద్యార్థులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



క్షేత్రస్థాయి సమస్యల
పరిష్కారానికి సమగ్ర చర్యలు

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను వేగవంతం చేయాలి.. విద్యా ప్రమాణాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని రూరల్ ప్రభాతవార్త: క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం విస్తృతంగా పర్యటించారు.మండలంలోని కన్నాల గ్రామంలోని వ్యవసాయ భూములను, అడవి సోమనపల్లిలో నిర్మాణం అవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను, సోమనపల్లి లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సింగరేణి నీటి కారణంగా తమ వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించామని, ఇప్పటివరకు ఎలాంటి పెద్దస్థాయి ముంపు జరగలేదని తెలిపారు. భవిష్యత్తులో కూడా సింగరేణి నీటి వల్ల వ్యవసాయ భూములు ముంపునకు గురికాకుండా అవసరమైన ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభించేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల పురోగతికి సంబంధించి నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను ఆదేశించారు.ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు.

జగిత్యాల జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆగస్టు 21, 2026న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 12 గంటలకు జగిత్యాల జిల్లాకు చేరుకొని ధరూర్ క్యాంప్, జగిత్యాల జిల్లా లో నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీకి చేరుకుని, మధ్యాహ్నం 1:00 గంటల నుంచి 1:30 గంటల వరకు కాలనీని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4:30 గంటల వరకు జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 4:30 గంటల నుంచి 7:00 గంటల వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు
ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
మహిళా సంఘాల సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు
బోయినపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్
మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

బోయిన్ పల్లి ప్రభాత వార్త మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.గురువారం బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మహిళా సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహిళా సంఘాలు అంటే రుణాలు అందించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం మాత్రమే కాదని, మహిళల గుర్తింపు, సంక్షేమం, సాధికారతతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళ కుటుంబంలోని అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తూ, పిల్లల ఆరోగ్యం, కుటుంబ అవసరాలపై ఎంతో శ్రద్ధ చూపుతారని, చాలాసార్లు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై మాత్రం తగినంత శ్రద్ధ చూపరని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా క్షేమంగా ఉంటుందని, అందుకే మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మన దేశంలో చాలా మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. మహిళలకు తమ ఆరోగ్య పరిస్థితి, ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈఆరోగ్యం యాప్ ద్వారా ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.మహిళా సంఘాల సభ్యులందరికీ 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా మహిళల్లో ఉన్న ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించేం దుకు అవకాశం ఉంటుందన్నారు. వైద్య పరీక్షల ఫలితాల వివరాలను వారి మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేస్తారని, రిపోర్టు గురించి వైద్యులను సంప్రదించి, వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. చికిత్స అవసరమని వైద్యులు సూచించినప్పుడు తప్పనిసరిగా చికిత్స ప్రారంభించాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. మీ ఆరోగ్యం, మీ కుటుంబ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.మొదటి దశలో జిల్లాలోని బోయినపల్లి, వేములవాడ, వీర్నపల్లి, కోనరావుపేట, తంగళ్ళపల్లి మండలాల్లో మహిళా సంఘాల సభ్యులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదట బోయినపల్లి మండలంలో ప్రారంభించామని, రేపటి నుండి మిగతా నాలుగు మండలాల్లో ప్రారంభం అవుతుందని వివరించారు.బోయినపల్లి మండలంలోని 31 విలేజ్ ఆర్గనైజేషన్ల పరిధిలో 819 స్వయం సహాయక సంఘాల్లో 9,424 మంది సభ్యులు ఉన్నారని, వారందరికీ దశలవారీగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజూ 50 మంది మహిళా సంఘాల సభ్యులకు పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు.ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించు కునేందుకు గ్రామైక్య సంఘాల భవనాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సమూహంగా ఏర్పడి వ్యాపారాలు నిర్వహించే దుకు, కొత్త యూనిట్లు స్థాపించేందుకు ఆసక్తి ఉన్న వారు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, వైద్యారోగ్య శాఖ అధికారిణి ఏంజెలా అల్బ్రెడ్, సర్పంచ్ మోహన్, మండల ప్రత్యేక అధికారి శరత్, తహసీల్దార్ షరీఫుద్దీన్, వైద్యులు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం అభివృద్ధిపై సమీక్ష

సింగరేణి స్థలాల నివాసితులకు పట్టాలపై చర్చ
భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచన

గోదావరిఖని, ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై అధికారులతో చర్చించారు.సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న ప్రజలకు వైఎస్ఆర్ పట్టాల మంజూరు అంశంపై ప్రధానంగా సమీక్షి ంచారు. అర్హులైన వారికి పట్టాలు అందేలా చేపట్టాల్సిన చర్యలు, ఎదురవుతున్న సమస్యలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు



అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రామగుండం నియోజకవర్గంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై కూడా సమావేశంలో చర్చించారు. పెండింగ్ పనులను గుర్తించి, వాటిని వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ జ్ఞ అరుణశ్రీ, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, సింగరేణి జీఎం, మున్సిపల్, రెవెన్యూ శాఖల

తల్లి గొంతు కోసి, తనయుడు ఆత్మహత్య

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లి పరిస్థితి విషమం

మానకొండూర్, ప్రభాతవార్త : నవ మాసాలు మోసి, కనిపెంచిన కొడుకు కసాయిగా మారి కన్నతల్లి ని గొంతును కత్తితో కోసి, తనయుడు వడ్లూరి శ్రావణ్ కుమార్ (33) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మానకొండూరు మండలం వెల్ది గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన వడ్లూరి దుర్గమ్మ నరసయ్య దంపతులకు శ్రావణ్ కుమార్, స్వరూప ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిద్దరికీ పెళ్లిళ్లు అయ్యాయి. శ్రావణ్ కుమార్ ఏడేళ్ల క్రితమే వివాహం జరిగింది. గత నాలుగు ఏళ్లుగా శ్రావణ్ కుమార్ భార్య రావడంలేదని మానసికంగా ఒత్తిడికి లోనై, గత కొంతకాలంగా మానసిక స్థితి సరిగలేక తిరుగుతుండేవాడు. శుక్రవారం సాయంత్రం తండ్రి నరసయ్య



ఇంటి వచ్చేసరికి భార్య దుర్గమ్మ రక్తపు మడుగుల్లో కనిపించింది. కొడుకు శ్రావణ్ ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. దీంతో తండ్రి నరసయ్య కేకలు వేయడంతో స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని రక్తపు మడుగులో ఉన్న దుర్గమ్మను 108 వాహనంలో చికిత్స నిమిత్తం కరీంనగర్ హాస్పిటల్‌కి తరలించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్గమ్మ చికిత్స పొందుతుంది. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న వృద్ధురాలని పరిశీలించి,జరిగిన ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్, మానకొండూరు సిఐ శ్రీలత ఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా మానసిక స్థితి బాగలేదని మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు మానకొండూరు సిఐ శ్రీలత తెలిపారు.

మానవత్వంతో రక్తదానం చేసిన ఫోటోగ్రాఫర్లు

పెద్దపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు
85 మందితో రక్తదాన శిబిరం, సీనియర్లకు సన్మాన కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక నందన గార్డెన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు 85 మంది ఫోటోగ్రాఫర్లు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, పట్టణంలో జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన



ఫోటోగ్రాఫర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారితో పాటు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, అరుణ్, రాజు, మంచిర్యాల జిల్లా నాయకులు సురేష్, సాగర్, సుధాకర్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, దాదాపు 200 మంది ఫోటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు..

పేద ప్రజల అభ్యున్నతి లక్ష్ ్యంగా ముందుకు..
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్ అన్నారు.ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావుతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.ఇందులో భాగంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు రేషన్ కార్డులను అందజేస్తూ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.రానున్న రోజుల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.ఆగస్టు 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లు పంపిణీ చేస్తుందని అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ తెలిపారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చొరవ తీసుకొని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి దరఖాస్తులు ప్రభుత్వానికి అందే విధంగా చూడాలని పిలుపునిచ్చారు.అబ్బాపూర్ గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని అబ్బాపూర్, పెరిక పల్లె రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఎలాంటి ఆలోచన లేకుండా చేపట్టిన రాజకీయ నిర్మాణంతో రైతులకు సాగునీరు అందడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ కాలం లో నిర్మాణం చేసిన ప్రాజెక్టుల ద్వారానే సాగునీరు లభ్యమవుతుందని విజయ రమణారావు తెలిపారు.ఎలాంటి కోతలు లేకుండా రైతుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రానున్న రోజుల్లో రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని విజయ రమణారావు హామీ ఇచ్చారు.గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, జగిత్యాల జిల్లా గంధ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,పీఏసీఎస్ చైర్మన్లు లోక జలపతి రెడ్డి,పుల్లూరి వేణుగోపాల్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేశం, కృష్ణారెడ్డి, ప్రసాద్,ఎంపీడీవో పద్మజ,తాహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు,డిఈ రాజమోళి,ఉప సర్పంచ్,గ్రామ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

రైస్ మిల్లులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

మంథని ప్రభాతవార్త:

మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి ్మ పారా బాయిల్డ్ రా రైస్ మిల్లులో గురువారం అధికారులు తనిఖీలు నిర్వహించారు.202223 ఆర్థిక సంవత్సరంలో యాక్షన్ పాడికి సంబంధించి ప్రభుత్వానికి డబ్బులు బకాయి ఉన్న మిల్లు యజమాని రూ. 8.60 కోట్లు ప్రభుత్వానికి బకాయి ఉండగా విజిలెన్స్ అధికారులు బకాయి చెల్లించాలని సూచించడంతో రూ. 50 లక్షలకు చెక్కు రాసి ఇవ్వడంతో పాటు ప్రభుత్వ నిర్ణయించిన గడువులోపు బకాయి మొత్తం చెల్లిస్తానని అధికారులకు సూచించిన మిల్లు యజమాని ఈ తనిఖీలో విజిలెన్స్ డి.ఎస్.పి సీతారెడ్డి, సిఐలు అనిల్ కుమార్, వరుణ్ కుమార్, తహసిల్దార్ దినేష్ చంద్ర, సివిల్ సప్లై డిటి పోచయ్య, ఎఫ్ ఐ రాజిరెడ్డి లో ఉన్నారు.

నీటి కుంటలో పడి ఇద్దరు విద్యార్థుల మృతి ఘటనలో టీచర్ సస్పెన్షన్

మల్యాల , ప్రభాతవార్త:

మల్యాల మండల కేంద్రంలోని సమీకృత బాలుర వసతిగృహం లో ఉంటూ,సమీపంలోని వడ్డెర కాలనీకి చెందిన మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఈ నెల 3న నీటి కుంటలో పడి మృతి చెందిన ఘటనలో పాఠశాలకు చెందిన టీచర్ ఎస్. విట్టల్‌ను సస్పెండ్ చేశారు, ఈ మేరకు జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము ఉత్తర్వులను జారీ చేశారు, పాఠశాల లో 4 వ తరగతి చదువు తున్న జగన్నాథ సుశాంత్, 5 వ తరగతి విద్యార్థి వనం విష్ణు అనే ఇద్దరు విద్యార్థులు పాఠశాలకు సమీపంలో గల కొత్త కుంటలో పడి మృతి చెందిన సంఘటన పై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది, కమిటీ నివేదిక అనంతరం పాఠశాల ఇన్చార్జి హెచ్ఎంగా ఆరోజు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఎస్.విట్టల్ తన విధి నిర్వహణలో నిరక్ష ్య్ల వహించిన కారణంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు మల్యాల ఎంఈఓ జయసింహారావు తెలిపారు,

కోరుట్లలో మైనర్ బాలికపై అమానవీయ దాడి

ఇంటి వద్ద దింపుతా అని తెలిపి నిర్మానుష్య ప్రదేశంలో బాలికపై అత్యాచారం
పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాలిక కుటుంబ సభ్యులు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో ఓ మైనర్ బాలికపై అమానవీయ దాడి జరిగింది. పొట్టకూటి కోసం ఓ మైనర్ బాలిక తాను నమ్ముకున్న కుటుంబానికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండాలని ఓ షాపింగ్ మాల్ లో పనిచేస్తూ కాలం వెళ్ళదిస్తుంటే ఆ బాలికను తన ఇంటి వద్ద దింపుతా అని తెలిపిన ఓ యువకుడు నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేసిన ఘటన కోరుట్ల పట్టణంలో బుధవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం ఈనెల 19 బుధవారం 17 సంవత్సరాల ఓ బాలిక కోరుట్లలోని ఒక షాపింగ్ మాల్‌లో పని చేస్తోంది. బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో తనకు తెలిసిన వ్యక్తి బైక్‌పై ఇంటి వద్ద దింపుతానని చెప్పి ఆమెను బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని కల్లూర్ రోడ్డులో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి బెదిరించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన అనంతరం బాధితురాలు ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని తన తల్లికి తెలియజేయగా, ఆమె పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. బాధితురాలికి అవసరమైన వైద్య, ఇతర సహాయ చర్యలు చట్టప్రకారం చేపట్టబడుతున్నాయని, మైనర్ బాధితురాలి గోప్యతను కాపాడేందుకు బాధితురాలి, నిందితుడి గుర్తింపు వివరాలను వెల్లడించడం లేదని ఎస్ఐ శ్యామ్ రాజ్ వివరించారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ "I, CHANDANAGIRI LAXMI GANGARAJ, W/o Gangaraj Sandargiri, R/o Prakasam Rd, Koratla - 505326, changed my surname to SANDARGIRI. New name: SANDARGIRI LAXMI GANGARAJ. Vide Aff. No. 381567217867420085 66-000852063815672 dtd 14/08/2016 before Notary Govt of Telangana."

(Ro.No.20464)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ఘనంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత ఘనంగా పండుగ వాతావరణంలో ఈ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, మారుమూల గ్రామాల నుండి క్రీడాకారులు తయారు కావాలన్నారు. విద్యార్థులు క్రీడల వలన మానసిక ఉల్లాసము తో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని, గెలుపు ఓటములను సమానత్వముగా స్వీకరించి విద్యార్థులు చరవాణి కి దూరంగా ఉండాలని కోరారు. చిన్నతనం నుండి చిన్న చిన్న ఆటలతో క్రీడల్లో రాణించాలని ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడాకారులుగా రాణించేలా ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కరూ దేశం గర్వించేలా కష్టపడి ఆటల్లో రాణించడంతో చక్కటి ఉద్యోగాలు వస్తాయన్నారు. సాయి జీనియస్ హై స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్ రమేష్ క్రీడాకారులకు బహుమతి ప్రధాన దాత, ట్రస్మా అధ్యక్షుడు ఎంఏ. బారి, వార్డు కౌన్సిలర్ సురేందర్ , వసీం, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డిలు మాట్లాడుతూ ఈ పోటీల్లో 1360 మంది క్రీడాకారులు పాల్గొన్నారు రన్నింగ్ , త్రోస్, జంప్స్, వివిధ రకాల నిర్వహించడం జరిగింది చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 40 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, స్థానిక అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజల్ రామ్ దాస్, అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి బి. కొమురయ్య, వ్యాయామ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు శంకర్, రవి, కార్తీక్, ఉపాధ్యాయులు ప్రశాంత్, రాజేష్, నవీన్, వెంకట్ రెడ్డి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

సంస్కరణల సృష్టికర్త రాజీవ్ గాంధీ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



సంస్కరణలకు సృష్టికర్త రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో బుధవారం దివంగత మహానేత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన తెలుగు కమ్యూనికేషన్ ఐటీరంగం అలీన విధానం 18 సంవత్సరాలకే ఓటు హక్కు గ్రామాలకు టెలిఫోన్ విస్తరణ ఎడ్యుకేషన్ పాలసీ పొరుగు దేశాల పట్ల మైత్రి ఇలా చెప్పుకుంటూ పోతే దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చిన ధీరుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అప్పటి కొంతమంది ఎల్ టి టి ఈ ఉగ్రవాదులు ఆయన పగబట్టి 1992 మే 21న పెరంబదూర్ లో హత్య చేశారని, ఆయనను హత్య చేయడానికి యావత్ దేశం మొత్తం ఖండిస్తూ ఆ రోజున జాతీయ ఉగ్రవాద నిర్మూలన దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొంతం రాజం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు తోట గంగాధర్, లక్ష్మీనారాయణ, సోగ్రాభి, కో ఆప్షన్ సభ్యులు బొద్దరి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రాజశేఖర్, ఎడ్ల రమేష్, నజ్జు, రిజ్వాన్ పాషా, శేఖర్ రెడ్డి, ఎతిరాజం నర్సయ్య, రమేష్, అక్బర్, వెంకటస్వామి, గంగాధర్, రాజేశం, దివాకర్, శ్రీరామ అమరేందర్, ఎంభేరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు యూనిఫాంల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ 14వ వార్డు అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు యూనిఫాంలను కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, కౌన్సిలర్ రెంజర్ల కళ్యాణీలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వస్తువులు కల్పించిందని, అందులో భాగంగానే నేడు ఉచిత యూనిఫాంలో పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు ఉచితంగా యూనిఫాంలో అందిస్తుందని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క చిన్నారులు ఉపయోగించు కోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త: ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరుట్ల ప్రభుత్వ ఆసు పత్రిలోని ఐసీటీసీ సెంటర్ సిబ్బంది సూచించారు. గురువారం ఐసీటీసీ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలు-వాస్తవాలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ పై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లోనూ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ సందీప్, ఐసీటీసీ సెంటర్ కౌన్సిలర్ మల్లికార్జున్, ల్యాబ్ టెక్నీషియన్ మొహమ్మద్ సాజీద్ అలీ, ఎన్జీవో ప్రతినిధి శంకర్, రమ్య, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కోరుట్లలో బయటపడిన ఆంజనేయ, కాలభైరవ స్వామి విగ్రహాలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం ఐలాపూర్ రోడ్డు టిటిడి కళ్యాణ మండపంలో ఎండోమెంట్ అధికారులు క్లీన్ చేయగా అక్కడ ఆంజనేయస్వామి, కాలభైరవ స్వామి విగ్రహాలు బయటపడ్డాయి. విగ్రహాలు బయటపడ్డ విషయం తెలుసుకున్న కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవి నరేష్, బిజెపి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు వెంటనే అక్కడికి వెళ్లి ముదిరాజ్ సంఘం పెద్దలు ఆంజనేయస్వామిని కాలభైరవుని శుద్ధి చేసి పసుపు కుంకుమలతోటి అభిషేకం చేసి, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అతి త్వరలో అక్కడే వేద పండితులను తీసుకువెళ్లి ఆంజనేయస్వామి కాలభైరవ స్వామి ఏ ప్రాంతంలో గుడి కడితే బాగుంటదో తెలుసుకొని త్వరలో ఆంజనేయ స్వామికి కాలభైరవ స్వామికి గుడి నిర్మించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ,నెమురీ విజయ్, కార్యదర్శులు చెట్లపెల్లి ఓం ప్రకాష్, బాల్క ప్రేమ్ సాగర్, గడ్డం రాజశేఖర్,పాతర్ల సత్యం, అల్వాల సత్యనారాయణ, కలాల భూమ సాయిలు ,పాతర్ల నరసయ్య, కార్యకర్తలు ముదిరాజ్ సంఘం పెద్దమనుసులు, కుల సభ్యులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



భీమారంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ సరుకులు సక్రమంగా అందడంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు కార్డు ఉపయోగ పడుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యపై నిరసన

మేడిపల్లి, ప్రభాతవార్త :



నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య ఘటన అత్యంత విషాదకరమైందని, తీవ్రంగా ఖండించదగినదని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న కొందరు పదో తరగతి విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై, డబ్బు కోసం ప్రిన్సిపాల్ రూపారెడ్డిని హత్య చేసినట్లు వెలువడిన సమాచారం సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ దారుణ ఘటనను స్కూల్ యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తుదన్నారు. మృతిచెందిన ప్రిన్సిపాల్ రూపారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు

ఎఫ్ఎల్ఎన్ అమలుపై ప్రత్యేక దృష్టి

మేడిపల్లి, ప్రభాతవార్త: ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీనర్సయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పఠనం, రాయడం, గణితంపై ప్రాథమిక అవగాహన కల్పించడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచేందుకు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన బోధనా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు త్రిలోచనరెడ్డి, సెక్రటరీ సురేందర్, ఉపాధ్యాయులు, సంబంధిత విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అసలే శ్రావణమాసం..

ఆపై ధరల దెబ్బ

చేదెక్కిన చెక్కెర.. కొండెక్కిన కొబ్బరికాయలు..

ఊరిస్తున్న ఉల్లి నెలరోజుల్లోనే నిత్యావసరాల ధరలకు రెక్కలు

పూజా సామగ్రి నుంచి వంటింటి సరుకుల వరకు భగ్గుమంటున్న రేట్లు

అదును చూసి ధరలు పెంచుతున్న వ్యాపారులు, దళారులపై ఆరోపణలు

పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెరుగుతున్న ఆర్థిక భారం

ధరల నియంత్రణపై ప్రభుత్వాల నిర్లక్ష్యమంటూ వినియోగదారుల ఆవేదన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: అసలే శ్రావణమాసం.. పూజలు, వ్రతాలు, నోములతో ప్రతి ఇంటా ఆధ్యాత్మిక సందడి. ఈ సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కసారిగా భగ్గుమనడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల బతుకులు మరింత భారంగా మారాయి. నిన్నటి వరకు అందుబాటులో ఉన్న చెక్కెర చేదెక్కగా.. రూ.20లకే దొరికిన కొబ్బరికాయలు కొండెక్కాయి. వంటింటి ప్రధాన అవసరమైన ఉల్లిగడ్డ ధర కూడా ఒక్కసారిగా పెరగడంతో సామాన్యుడు మార్కెట్‌కు వెళ్లాలంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది.వర్షాభావ పరిస్థితులు, మార్కెట్‌కు ఇంకా పూర్తిస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు రాకపోవడం వంటి కారణాలను చూపుతూ వ్యాపారులు ధరలు పెంచుతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఉత్పత్తుల కొరత పూర్తిస్థాయిలో ఏర్పడకముందే కొందరు పెద్ద వ్యాపారులు, పెట్టుబడిదారీ సంస్థలు, మధ్యవర్తులు ధరలను ఇష్టారాజ్యంగా పెంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం నెలరోజుల వ్యవధిలోనే పలు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్ తలకిందులైంది.

చేదెక్కిన చెక్కెర

చాయ్ నుంచి పండుగలు, పూజలు, తీపి పదార్థాల తయారీ వరకు చెక్కెర వినియోగం ప్రతి ఇంటా ఉంటుంది. ముఖ్యంగా శ్రావణమాసంలో పూజలు, నైవేద్యాలు, ప్రసాదాల కోసం చెక్కెరకు మరింత డిమాండ్ ఉంటుంది. అలాంటి సమయంలో కిలో చెక్కెర ధర ఒక్కసారిగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. నెలరోజుల క్రితం కిలో చెక్కెర సుమారు రూ.44కు లభించగా, ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో రూ.63 నుంచి రూ.65 వరకు విక్రయిస్తున్నట్లు స్థానిక వినియోగదారులు చెబుతున్నారు. ధరల పెరుగుదల ప్రభావం నేరుగా పేద కుటుంబాలపై పడుతోంది. రోజూ కూలీ పనికి వెళ్లి వచ్చిన సంపాదనతో ఇంటి ఖర్చులు నెట్టుకొచ్చే కుటుంబాలకు నిత్యావసరాల ధరలు పెరగడం పెద్ద దెబ్బగా మారింది.ఛాయ్‌లో వేసే చెక్కెర కూడా లెక్కేసుకుని వాడాల్సిన పరిస్థితి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీపి పదార్థాలు తయారు చేసే చిన్న వ్యాపారులు సైతం పెరుగుతున్న ముడిసరుకు ధరలతో ఇబ్బందులు పడుతున్నారు.

కొబ్బరికాయలకు కొండంత ధర

శ్రావణమాసం అంటేనే పూజలు, వ్రతాలు, ఆలయ దర్శనాలు గుర్తుకొస్తాయి. తెలంగాణాలోని అనేక గ్రామాలు, పట్టణాల్లో ప్రతి శని, మంగళవారాల్లో ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు భారీగా తరలివెళ్తారు. కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకోవడం, పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇదే డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొబ్బరికాయల ధరలు అమాంతం పెంచేశారనే విమర్శలు వస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం రూ.20 వరకు లభించిన కొబ్బరికాయ ప్రస్తుతం రూ.35 నుంచి రూ.40 వరకు పలుకుతోందని భక్తులు వాపోతున్నారు. కుటుంబంతో కలిసి ఆలయానికి వెళ్తే పూజా సామగ్రి ఖర్చే భారీగా పెరుగుతోందని అంటున్నారు. పూలు, పండ్లు, కొబ్బరికాయలు, ఇతర పూజా సామగ్రి ధరలు కూడా పెరగడంతో శ్రావణమాసపు పూజలకు సామాన్యుడు అదనపు భారం మోయాల్సి వస్తోంది.

ఊరిస్తున్న ఉల్లిగడ్డ..!

వంటింట్లో ఉల్లిగడ్డ లేని రోజు అరుదు. కూరల్లో, పచ్చళ్లలో, చిరుతిళ్లలో, ఇతర ఆహార పదార్థాల్లో ఉల్లి కీలకమైనది. అలాంటి ఉల్లి ధర కూడా ఇటీవల ఒక్కసారిగా పెరిగింది. కొద్ది రోజుల క్రితం కిలో రూ.20 వరకు ఉన్న ఉల్లిగడ్డ ప్రస్తుతం కొన్ని మార్కెట్లలో రూ.50 వరకు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు.రోజువారీ కూరగాయల కొనుగోలుకే ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ఈ ధరల పెరుగుదల మరింత భారంగా మారింది.ఏ కూర వండాలన్నా ముందు ఉల్లి ధరే గుర్తుకొస్తోంది. గతంలో





కిలో కొనేవాళ్లం.. ఇప్పుడు పావుకిలో, అర కిలోతో సరిపెట్టుకోవాల్సి వస్తోందిఅని పలువురు మహిళలు వాపోతున్నారు.

ఏది కొందామన్నా భగ్గుమంటేనే..

చెక్కెర, కొబ్బరికాయ, ఉల్లి మాత్రమే కాదు.. పప్పులు, చింతపండు, అల్లం, వెల్లుల్లి, మంచినూనె, ఉప్పు తదితర నిత్యావసరాల ధరలు కూడా సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఒక వస్తువు ధర పెరిగితే మరో వస్తువు కొనుగోలుతో సర్దుబాటు చేసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు వంటింట్లో అవసరమయ్యే అనేక వస్తువుల ధరలు ఒకేసారి పెరగడంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి గందరగోళంగా మారింది.డబ్బు ఉన్న కుటుంబాలకు ధరల పెరుగుదల కొంతవరకు భారంగా అనిపించినా.. నిత్యం కూలి పనికి వెళ్లి సంపాదించే నిరుపేదలకు మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఉదయం సంపాదించిన కూలీ సాయంత్రానికి కూరగాయలు, సరుకులకే సరిపోతుందనే ఆవేదన వ్యక్తమవుతోంది. ఒకప్పుడు మార్కెట్‌కు రూ.500 తీసుకెళ్లి వారం రోజులకు సరిపడా సరుకులు తెచ్చుకునే వారు.. ఇప్పుడు అదే మొత్తానికి కొన్ని రోజులకు కూడా సరిపడా వస్తువులు రావడం లేదని చెబుతున్నారు.

సన్నబియ్యం కోసం అష్టకష్టాలు

ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ, కుటుంబ అవసరాలకు సరిపడా బియ్యం అందడం లేదని పలువురు చెబుతున్నారు. కుటుంబంలో సభ్యుల సంఖ్య, వారి వినియోగాన్ని బట్టి అదనంగా మార్కెట్‌లో బియ్యం కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు. ఈ క్రమంలో సన్నరకం, ఫైన్ క్వాలిటీ బియ్యం ధరలు కూడా పెరగడం పేద, మధ్యతరగతి కుటుంబాలను కలవరపెడుతోంది.మార్కెట్‌లో వివిధ బ్రాండ్ల పేర్లతో సన్నబియ్యాన్ని విక్రయిస్తూ అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. క్వింటాల్‌కు వేల రూపాయల మేర ధరలు పలకడంతో కిలో బియ్యం ధర కూడా సామాన్యుడికి భారంగా మారుతోంది. జమ్మికుంట, హుజూరాబాద్, సుల్తానాబాద్, పెద్దపల్లి, మెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో సన్నరకం ధాన్యానికి డిమాండ్ అధికంగా ఉండటంతో వ్యాపార వర్గాలు ధరలను పెంచుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గ్రామాల నుంచే ధాన్యం కొనుగోలు..

గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, మోతుబరి కుటుంబాల వద్ద నుంచి సన్నరకం ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్న కొందరు వ్యాపారులు, ఏజెంట్లు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడ మిల్లింగ్ చేసి, వివిధ బ్రాండ్ల పేర్లతో ప్యాకింగ్ చేసి తిరిగి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.స్థానికంగా పండిన ధాన్యం స్థానిక ప్రజలకు సరసమైన ధరలకు అందకుండా.. ఇతర ప్రాంతాలకు తరలిపోతుండటంతో ఇక్కడి మార్కెట్‌లో సన్నబియ్యానికి కొరత ఏర్పడుతోందనే వాదన కూడా వినిపిస్తోంది. డిమాండ్ పెరిగినప్పుడల్లా వ్యాపార వర్గాలు ధరలను మరింత పెంచుతున్నాయని, దీనిపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎవరి దందా వారిదేనా?

మార్కెట్‌లో ధరల పెరుగుదలపై పర్యవేక్షణ లేకపోవడమే ప్రధాన సమస్యగా వినియోగదారులు చెబుతున్నారు. ఒకే వస్తువు ఒక దుకాణంలో ఒక ధర, మరో దుకాణంలో మరో ధరకు విక్రయిస్తున్న పరిస్థితులు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ప్యాకెట్లపై ధరలు ఉన్నా, రకరకాల బ్రాండ్లు, నాణ్యత పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారంటున్నారు.నిత్యావసర వస్తువుల ధరలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత సరఫరాల శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిల్వలు, సరఫరా, ధరలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, ఇష్టారాజ్య ధరల పెంపుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వాలు స్పందించాలి

పేద, మధ్యతరగతి ప్రజల జీవన వ్యయం రోజురోజుకూ పెరుగుతోందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు విద్య, వైద్యం, రవాణా ఖర్చులు పెరుగుతుండగా.. మరోవైపు వంటింటి సరుకులు కూడా అందుబాటుకు దూరమవుతున్నాయని అంటున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలో లేకపోతే సామాన్య కుటుంబాల బడ్జెట్ పూర్తిగా దెబ్బతింటుందని చెబుతున్నారు.జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మార్కెట్లలో ధరలను పరిశీలించాలని, నిత్యావసర వస్తువుల ధరలపై నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

వరాలిచ్చే దేవత వరలక్ష్మీ

శుభాలు కలగాలని వ్రతాల నిర్వహణ

స్కాంద పురాణంలో వరలక్ష్మీ వ్రతం గురించి పరమేశ్వరుడు వివరించిన వైనం

ప్రత్యేకతను సంతరించుకున్న వరలక్ష్మీ వ్రతాల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్న మహిళలు

నేడు వరలక్ష్మీ వ్రతం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా మహిళలు ఈ వ్రతాలను ఆచరిస్తారు. గృహాలను శుభ్రంగా నీటితో కడిగి ఉదయాన్నే తలంటి స్నానాలను ఆచరించి వ్రతానికి కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేసుకుని భక్తిశ్రద్ధలతో వ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వరలక్ష్మీ దేవత విష్ణుమూర్తి భార్య. హిందూ మత ప్రకారం ఈ పండుగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. మంచి భర్త రావాలని అమ్మాయిలు కూడా వరలక్ష్మీ దేవతను పూజిస్తారు. దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు తోపాటు సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి లభిస్తుందని నమ్మకం. శ్రావణమాసం కూడా పవిత్రమైన మాసం కావడంతో వరలక్ష్మీ వ్రతాలు చేసుకుంటే అన్ని శుభాలు కలుగుతాయని మహిళలు, భక్తుల నమ్మకం. ఈ క్రమంలోనే వ్రతాలను భక్తిశ్రద్ధలతో చేపడతారు. వ్రతాల నిర్వహణకు పురాణ గాథలు ఉన్నాయి. స్కాంద పురాణంలో పరమేశ్వరుడు వరలక్ష్మీ వ్రతం గురించి పార్వతి దేవికి వివరించినట్లు పేర్కొన్నారు. ఈ లోకంలో స్త్రీలు సకల అష్టైశ్వర్యాలను, పుత్ర పౌత్రాధులను పొందేందుకు వీలుగా ఏదైనా ఒక వ్రతాన్ని సూచించమని పార్వతి దేవి ఆది దేవుడిని కోరుతుంది. ఈ క్రమంలో శంకరుడు గిరిజకు వరలక్ష్మీ వ్రత మహత్యాన్ని వివరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే శివుడు ఆమెకు చారుమతి దేవి వృత్తాంతాన్ని తెలియజేశాడని అంటున్నారు. భర్త పట్ల ఆదరాన్ని, అత్తమామల పట్ల గౌరవాన్ని ప్రకటిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతలను నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీ దేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా పూజించేది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగే స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం తను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరిసంపదలని అందుకుందని ఈశ్వరుడు గౌరీకి విషదపరిచాడని పురాణ కథనం. ఈ క్రమంలో పార్వతి దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి వరలక్ష్మీ కృపకు పాత్రురాలైందని చెబుతుంటారు. అష్టలక్ష్ములో వరలక్ష్మీ దేవికి ఓ ప్రత్యేకత ఉంది. మిగిలిన లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని శాస్త్రం చెప్తుంది. శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. సర్వ మంగళ సంప్రాప్తి కోసం, సకలాబీష్టాల కోసం, నిత్య సుమంగళీగా వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతాలను చేస్తారు. వ్రతాల నిర్వహణకు కావలసిన సామాగ్రిని మహిళలు సిద్ధం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, తమలపాకులు, వక్కలు, అరటి పండ్లు, అగరవత్తులు, హారతి కర్పూరం, పసుపు అక్షింతలు, పూలు, కొబ్బరి కాయ, పంచామృతాలు, నూనె, ఆవు నెయ్యి, అమ్మవారికి కలశము, అర్చన కలశము, బియ్యం తదితర సామాగ్రిని సిద్ధం చేసుకున్నారు. అమ్మవారిని అలంకరించేందుకు కావలసిన వస్తువులను ఏర్పాటు చేసుకున్నారు. ముందుగా పసుపుతో గణపతిని చేసి పూజిస్తారు. కలశం లోనికి వరలక్ష్మీ దేవిని ఆవాహన చేసి సోడోపచార పూజలు నిర్వహించిన అనంతరం అధాంగ పూజ చేస్తారు. ఆ తర్వాత అష్టోత్తర శతనామ పూజతో నామాలను చదివి ధూప దీప నైవేద్యాలను సమర్పించి కర్పూర నీరాజనం మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇచ్చి పూజలను చేస్తారు. ముత్తయిదువకు తాంబూలాలను సమర్పిస్తారు. వరలక్ష్మీ వ్రత కథను చదువుతారు. ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. పుణ్య ఫలితాలు కలగాలని శుభాలు జరగాలని వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు జరుపుకునేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు.



మహిళా సంఘాలపై మెప్మా ఆర్‌పీల పెత్తనం.! పట్టించుకోని సీవోలు..

కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



పేద మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటునందిస్తూ, స్వయం సహాయక సంఘాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన కొందరు మెప్మా రిసోర్స్ పర్సన్లు (ఆర్‌పీలు) క్షేత్రస్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..! ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మహిళా సంఘాలపై పెత్తనం చెలాయిస్తూ, సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధిత సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు.తమ సౌలభ్యం కోసం సమాఖ్యలను మార్చుకోవాలన్నా, నిబంధనల ప్రకారం బ్యాంకు రుణాలు పొందాలన్నా కొందరు ఆర్‌పీలు కక్షపూరితంగా వ్యవహరిస్తూ అడ్డంకులు సృష్టిస్తున్నారని సభ్యులు వాపోతున్నారు. కొన్నేళ్లుగా లక్షలాది రూపాయల బ్యాంకు రుణాలు తీసుకుని, ఒక్క నెల కూడా బకాయి లేకుండా సక్రమంగా చెల్లిస్తున్న ఆదర్శ సంఘాలపై సైతం వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.సభ్యుల సౌలభ్యం దృష్ట్యా ఇతర వార్డు సమాఖ్యల్లో చేరాలని నిర్ణయించుకున్న సంఘాలపై మానసిక ఒత్తిడి తీసుకురావడంతో పాటు, కొత్త రుణాల మంజూరు ప్రక్రియను సైతం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. దీంతో మహిళా సంఘాల కార్యకలాపాలు, ఆర్థిక ప్రగతి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీవోల పర్యవేక్షణపై విమర్శలు

క్షేత్రస్థాయిలో ఆర్‌పీల పనితీరును పర్యవేక్షించాల్సిన కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీవోలు) సైతం ఫిర్యాదులను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు ఆర్‌పీలు అధికారుల అండదండలతోనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తే మహిళా సంఘాల సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉన్నప్పటికీ, పట్టించుకోకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని సభ్యులు అంటున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

ఆర్‌పీల వేధింపులతో విసిగిపోయిన బాధిత సంఘాల సభ్యులు నేరుగా జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించినట్లు సమాచారం. ప్రజావాణిలో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి, సంబంధిత సిబ్బంది వ్యవహారశైలిపై విచారణ జరిపించాలని కోరినట్లు తెలిసింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళా సంఘాల సమస్యలపై నిష్పాక్షిక విచారణ చేపట్టాలని, విధుల్లో నిరక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. స్వయం సహాయక సంఘాల లక్ష్యాలు, మహిళల ఆర్థికాభివృద్ధి దెబ్బతినకుండా మెప్మా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి!
ఎన్నికల హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

పీఆర్‌టీయూటీఎస్ జిల్లా కార్యదర్శి మంగ నలీన్ కుమార్



మల్లాపూర్ ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీలలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానం రద్దు ఒకటని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా కార్యదర్శి మంగ నలీన్ కుమార్ అన్నారు. ఈ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా స్పష్టంగా పొందుపరిచినందున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.సీపీఎస్ విధానం సుమారు 2.60 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక భద్రతకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన, భద్రమైన జీవితం గడిపేలా ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని అన్నారు.మార్కెట్ హెచ్చుతగ్గులపై ఆధారపడే సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి అనిశ్చితంగా మారుతోందని, తగినంత పెన్షన్ అందక అనేక మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు, మానోవేదనకు గురవుతున్నారని నలీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇకపై జాప్యం చేయకుండా వెంటనే కేబినెట్‌లో సీపీఎస్ రద్దుపై తీర్మానం చేసి, ఉద్యోగులు, ఉపాధ్యాయులందరినీ పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం ద్వారానే ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం నిజమైన ఆర్థిక భద్రత లభిస్తుందని ఉద్యోగులు భావిస్తున్నారని తెలిపారు.దేశంలోని పలు రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నలీన్ కుమార్ కోరారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వ అమలు చేసి ఉద్యోగులు ఉపాధ్యాయుల దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ప్రాథమిక విద్య పటిష్టతకు ఎఫ్.ఎల్.ఎన్

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



ప్రాథమిక విద్య పటిష్టతకు తొలిమెట్టు(ఎఫ్.ఎల్.ఎన్)లక్ష్యమని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ లో ప్రాథమిక తరగతులకు భోదించే ఉపాధ్యాయులతో ప్రస్తుత విద్యా సంవత్సరం మొదటి కాంప్లెక్స్ సమావేశం గురువారం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎఫ్. ఎల్.ఎన్.(తొలిమెట్టు) కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో భాష నైపుణ్యాలు,గణితంలో చతుర్వేద ప్రక్రియలు పెంపొందించడంలో ఉన్న అభ్యసన లోపాలను గుర్తించి,వెనుకబడిన విద్యార్థులకు గంటపాటు రెమెడిషన్ తరగతులు నిర్వహించడం ద్వారా కార్యక్రమ లక్ష్యం నెరవేర్చుటకు ఉపాధ్యాయులందరు కృషి చెయ్యాలని హెచ్ ఎం శ్రీనివాస్ రెడ్డి సూచించారు.అలాగే "ఐ బ్రీత్ ఇన్ ఎఫ్.ఎల్.ఎన్ బ్రీత్ అవుట్ ఎఫ్.ఎల్.ఎన్ " స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచిస్తు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేసిన "ఎఫ్.ఎల్. ఎన్.సెల్ఫీ స్టాండ్ "దగ్గర ఉపాధ్యాయులు సెల్ఫీలు తీసుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ నర్సింగరావు,మల్లేశం, రాజేంద్రప్రసాద్,సిఆర్‌పిలు నేరెళ్ల రేవతి,లక్షి ,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండలం కొత్తదామరాజుపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ ఉత్కం హనుమంతు మాజీ సర్పంచ్ కుమారుడు అజయ్ ఇటీవల జ్వరంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడికి చిన్నపిల్లలు ఉండటంతో కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురువారం అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, అజయ్ మృతి చెందిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చిన్న పిల్లలను చూసి వారి పరిస్థితిపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో బద్దం హరీష్ రెడ్డి ఉప సర్పంచ్ ముద్దం శరత్ గౌడ్ ఖి ఎండీ రఫీక్, సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకుడు తోట్‌శ్రీనివాస్‌ఖి ఆదిరెడ్డి ఖిఎలేటి మహేష్ రెడ్డిఖి గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ బద్దం కమలాకర్ రెడ్డిఖి రోడ్డు మీద గంగారెడ్డి ఖికాటిపల్లి వినయ్‌ఖి తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



భూగర్భ జలాల పెంపుకు పంట కుంటలు

ఎంపిడివో మహేందర్ రెడ్డి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



వ్యవసాయ భూముల్లో భూగర్భ జలాల పెంపుకు పంట కుంట(ఫామ్ పాండ్)లు ఎంతో ఉపయోగకరమని ఎంపిడివో మహేందర్ రెడ్డి అన్నారు.మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో తెలంగాణ జలసిరి పథకంలో భాగంగా పంట కుంట నిర్మాణ పనులను ఎంపీడీవో మహేందర్ రెడ్డి,సర్పంచ్ పుల్ల సాయిగౌడ్ లు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిడివో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఎదుర్కోవడానికి నీటి నిల్వలకు ప్రత్యామ్నాయ పద్ధతులు ఎంచుకోవాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఏపిఓ లక్ష్మ్యయ్య,పంచాయతీ కార్యదర్శి గుంటుక మమత,వివో ఉష,ఫీల్డ్ అసిస్టెంట్ కోరం వినోద్,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



భారతదేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దార్శనిక నాయకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.గురువారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా జువ్వాడి భవన్‌లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జువ్వాడి నర్సింగరావు, అనంతరం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని నూతన సాంకేతిక యుగం వైపు తీసుకెళ్లేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు కంప్యూటర్, టెలికమ్యూనికేషన్, సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు దేశ ప్రగతికి దోహదపడ్డాయని అన్నారు.దేశ భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణలు, యువతకు అవకాశాలు కల్పించేందుకు చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని జువ్వాడి నర్సింగరావు అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ హోదాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలములోని పొత్తూరు గ్రామంలో వారం రోజుల క్రితం అనారోగ్యం కారణాలతో మరణించిన చర్లపెల్లి అమర్ గౌడ్ కుటుంబ సభ్యులను గౌడ సంఘ సీనియర్ నాయకుడు ముత్యం బాలాగౌడ్ బుధవారం పరామర్శించారు.జవారిపేట గ్రామానికి చెందిన బాలాగౌడ్ మరణించిన కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు నగదు అందించారు.మృతునికి భార్య రమ్య, కుమారుడు టిల్లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

జిల్లా ఎస్పీ మహేష్ బి గితే
మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో
రాష్ట్ర స్థాయిలో జిల్లాకు రెండవ స్థానం
జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర ఈగల్ టీం ప్రశంసలు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్లను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 22 నుండి 26 వరకు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగు తుందని, మాదకద్రవ్యాల నిర్మూలన ఒక్క పోలీస్ శాఖతోనే సాధ్యం కాదని, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

యూరియాపై బిఆర్ఎస్ దుష్ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



యూరియా కొరత ఉందంటూ బిఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఎలాంటి యూరియా కొరత లేదని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ అన్నారు. గంభీరావుపేట మండలంలో యూరియా కొరతపై వస్తున్న ఆరోపణలపై గురువారము మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. యూరియా కోసం చెప్పులు క్యూలో పెట్టి రైతులు నిరీక్షిస్తున్నారంటూ వస్తున్న వార్తలపై స్పందించారు. సహకార సంఘ గోదాములో రైతులకు అందుబాటులో నిలువలు ఉన్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఫ్యాక్స్ గోదాంలో 491 బస్తాల యూరియా, కొత్తపల్లి ఫ్యాక్స్ గోదాంలో రైతులు తీసుకెళ్లగా 130 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నట్లు వివరించారు. యూరియా పక్కదారి పట్టకుండా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వము యాప్ ద్వారా రైతులకు యూరియా అందిస్తున్నట్లు తెలిపారు. యూరియా కొరత ఉందంటూ కొంతమంది సృష్టిస్తున్న అపోహలను రైతులు నమ్మదని సూచించారు. అలాంటి కొరత ఉండి తమ దృష్టికి తీసుకొచ్చిన పక్షంలో కాంగ్రెస్ పార్టీ దగ్గర ఉండి రైతులకు యూరియా అందిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగ్లా రాజు గౌడ్, ఎర్ర నరసయ్య, మల్యాల రాజ్వీర్, వేసాల వెంకటి, శంకర్, లింగం లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని అనంతారం గ్రామంలోగురువారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. చౌక ధరల దుకాణం వద్ద సర్పంచ్ ఒళ్లాల రజిత వెంకటేశం అధ్యక్షతన ప్రారంభమైన పంపిణిలో స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ పాల్గొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అవసరం అన్నారు. ప్రతి కుటుంబానికి కార్డులు అందేలా చూడాలని గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోనెపల్లి లావణ్య వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి మారుతి, జిపిఓ రాజు, మాజీ సర్పంచ్ చల్ల నారాయణ, వోల్లాల నరసయ్య, శ్రీను, బాబు, మద్ది ప్రసాద్, దోమకొండ కిరణ్ మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రూపారెడ్డి మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో ర్యాలీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: విద్యార్థుల చేతిలో అమానుషంగా హత్యకు గురైన ప్రిన్సిపాల్ రూపారెడ్డి మృతికి సంతాపంగా, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ గురువారం రాత్రి హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రస్మా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూపారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోరం సంజీవ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వకుళభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పాపారెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి కోటేశ్వర్ యాదవ్, ఎం. నారాయణ రెడ్డి, మాడిశెట్టి ప్రసాద్, బద్దుల రాజ్‌కుమార్, వేణు మాధవ్, షాజు థామస్, పి. సతీష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంత పల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్‌పల్లి మండలంలోని అనంతపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీని కన్వీనర్ రమేష్ కో కన్వీనర్ మల్లారపు చెందు వినోద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా చంద్రగిరి జాను ఉపాధ్యక్షులుగా గంగాధర రాజయ్య రొమాలసాగర్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం వినయ్ అధికార ప్రతినిధిగా తుంగపల్లి శంకరయ్య బూరుగు ప్రవీణ్ కొత్తూరు మల్లేశం మల్లయ్య గంగాధర లచ్చయ్య ఎల్లయ్య దుర్గయ్య మల్లయ్య కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయాలని ధర్నా.. రాస్తారోకో



గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండలం లింగన్నపేట వాగుపై తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి నాయకులు విద్యార్థులతో కలిసి గురువారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లింగన్నపేట వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బస్సులు తిరిగే విధంగా మట్టిరోడు పునరుద్ధరించాలని కోరారు. మండల కేంద్రానికి ఉన్న ఒక్క రోడ్డు సౌకర్యం లో బస్సులు రద్దయి నిత్యం కళాశాలకు రావడానికి అనేక అవస్థలు పడుతున్నట్లు విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు చుట్టూ తిరిగి వెళ్తుండడంతో నర్మాల క్యాంపు వద్ద దిగి నిత్యం మూడు కిలోమీటర్లు నడిచి కళాశాలకు రావలసిన పరిస్థితి నెలకొందని విద్యార్థులు వాపోయారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి మట్టి రోడ్డు పునరుద్ధరించాలని కోరారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎస్సై శ్రీకాంత్ లు సంఘటన స్థలానికి వచ్చి విద్యార్థులను శాంతింపజేశారు. వారం రోజుల లోపు బస్సులు నడిచే విధంగా రోడ్డు పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు నాయకులు శాంతించి ఆందోళన విరమించారు. కార్యక్రమంలో జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, పురుషోత్తం, దేవేందర్ యాదవ్, రాజేష్ లతోపాటు పలువురు నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్యాక్స్ వైస్ చైర్మన్ కు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్యాక్స్ వైస్ చైర్మన్ యాస తిరుపతిని గురువారం ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు ఉడుతల వెంకన్న, అవారు బాలయ్య, సింగరి శ్రీనివాస్, కముటం రాములు, నాయిని నవీన్ కుమార్, పర్శరాం, కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

శక్తి స్కీమ్ జీవో 97ను రద్దు చేయాలి

-ఎస్ఎఫ్ఐ మల్లారపు ప్రశాంత్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త: పాలిటెక్నిక్ విద్యను కాపాడాలని శక్తి స్కీమ్ జీవో 97ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. జీవో 97 ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు కలెక్టరేట్ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ ఆలోచనను నిలిపివేసి, ప్రభుత్వ విద్యను కాపాడాలని అన్నారు. ఎస్బి టెట్ ను శక్తి స్కీమ్ నుండి కాపాడాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి సమస్య పరిష్కరించాలని కోరారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునిగల రాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోసర్ కో ఆర్డినేటర్ టోనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నేరళ్ళ నరసింగం గౌడ్, సర్పంచ్ లు మోర లక్ష్మీరాజం, గదగొని సాగర్, నాయకులు లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్, జూపల్లి రాజేశ్వర్ రావ్, మందాటి తిరుపతి యాదవ్, జలంధర్ రెడ్డి, సుద్దాల కర్ణాకర్, బండి పరశురాములు, పయ్యావుల శ్రీనివాస్, గడ్డం మధుకర్, లింగారెడ్డి, సామల గణేష్, భరత్ గౌడ్, అభి గౌడ్, సాయి ప్రసాద్, ఎడ్ల తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా రేషన్ కార్డులు జారీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండలములో ఆయా గ్రామాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. పోతుగల్ గ్రామములో 1874 మంది లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ పెద్దిగారీ యాదమ్మ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండము రాజిరెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు జంగారాజు, గల్ఫ్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనమేనీ రాజు, మామిళ్ళ ఆంజనేయులు, గ్రామసభ్యులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

-తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని టీజీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన అన్నారు.జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో గురువారం బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 పై సూపర్వైజర్లు, సీడీపీవోల, ఎంపిఓల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిషేధ చట్టంలోని నిబంధనలు, బాల్య వివాహాలను గుర్తించడం, నివారించడం, బాధిత బాలికలకు రక్షణ కల్పించడం, సంబంధిత అధికారులకు సమాచారం అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు జరగడం మనందరికీ సిగ్గుచేటుఈ సందర్భంగా టీజీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన మాట్లాడుతూ ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతుండటం మనందరికీ సిగ్గుచేటని అన్నారు. 16 నుంచి 18 సంవత్సరాల వయస్సులోనే బాలికలు గర్భం దాల్చుతున్నట్లు పీహెచ్‌సీల నుంచి అందుతున్న గణాంకాలు బాల్య వివాహాలు ఇంకా జరుగుతున్నాయనే విషయాన్ని సూచిస్తున్నాయని తెలిపారు.18 సంవత్సరాల లోపు గర్భం దాల్చిన మహిళల వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని, అలాంటి కేసులు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులు పూర్తి వివరాలను పరిశీలించి బాల్య వివాహం జరిగిందా లేదా నిర్ధారించాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగిన తరువాత అడ్డుకోవడం కంటే, అసలు బాల్య వివాహం జరగకుండా ముందస్తు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు.బాల్య వివాహాల బాధితులను ఇతరుల పిల్లలుగా కాకుండా మన సొంత పిల్లలుగా భావించినప్పుడే వారికి సరైన న్యాయం చేయగలమని తెలిపారు. జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా అరికట్టాలని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అనేక బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి అడ్డుకోగలిగామని తెలిపారు.బాల్య వివాహం నిర్వహించడం తీవ్రమైన నేరమని, బాల్య వివాహాలకు సహకరించే, నిర్వహించే లేదా అందులో పాల్గొనే వ్యక్తులు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా. భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, సహాయ కార్మిక కమిషనర్ సురేందర్, డి పి ఆర్ ఓ వి. శ్రీధర్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు విజయ లక్ష్మీ, శ్రీనివాస్, శివకుమార్, సంబంధిత అధికారులు, ఎంపీఓలు, సీడిపీవోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారత దేశ మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా జగిత్యాల రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య గారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,బండ శంకర్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ పట్టణ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త మోహన్ ,బాల ముకుందం జిల్లా యూత్ అధ్యక్షులు



భీరం రాజేష్ భార్గవ్, డీసీసీ కార్యదర్శి పులి. నర్సయ్య, కాంగ్రెస్ సేవాదళ్ ముకేష్ ఖన్నా, డీసీసీ కార్యదర్శి కూసరి అనిల్ కన్వీనర్ చాంద్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు రవి,కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు మాజీ కౌన్సిలర్ లు నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలనపై అధికారులకు అవగాహన,శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన2026 కార్యక్రమాన్ని పారదర్శకంగా,నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆదేశించారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గురువారం ఎన్నికల అధికారులకు,సహాయక అధికారులకు,బూత్ స్థాయి పర్యవేక్షకులకు ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా పరిశీలనలో గుర్తించిన వివరాల లోపాలను, మ్యాపింగ్ లేని అంశాలను ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసి ధృవీకరించాలని స్పష్టం చేశారు.అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించాలని,తప్పుగా ఉన్న నమోదులను సవరించాలని అధికారులను ఆదేశించారు.క్లెయిమ్‌లు,అభ్యంతరాల స్వీకరణ దశలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను, ఆధారాలను పరిశీలించి సమగ్ర విచారణ



అనంతరం తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా,నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పరిశీలన ప్రక్రియను విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓటర్లు కూడా తమ వివరాలను పరిశీలించుకుని,ఏవైనా సవరణలు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకుని ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ సహాయకులు జయంత్ జిల్లా స్థాయి ప్రధాన శిక్షకులుగా వ్యవహరించి అధికారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

వర్తక సంఘం పలు సంఘాలకు మార్గదర్శకం

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:చాంబర్ ఆఫ్ కామర్స్(వర్తక సంఘం)జగిత్యా అధ్యక్షులుగా కమటాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా కప్పల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఎలిమిల్ల చంద్ర కాంత్, సహాయ కార్యదర్శిగా సామ సునీల్ కుమార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారు గురువారం మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు జీవన్ రెడ్డి మాట్లాడుతూ... వర్తక సంఘం ఎన్నికలు జగిత్యాల పట్టణములోని పలు సంఘాలకు మార్గదర్శకంగా ఉంటాయని ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడం సభ్యుల ఐకమత్యానికి సంఘ బలోపేతానికి సంఘ శ్రేయస్సుకు తార్కానంగా పేర్కొన్నారు. రెండవ పర్యాయం అధ్యక్షులుగా కమటాల శ్రీనివాస్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం వారి పారదర్శకతకు నిదర్శనంగా పేర్కొంటూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని వారి స్వహస్తములతో సన్మానించడం జరిగింది.



జగిత్యాల వార్త



గ్రామీణ ప్రాంతాల వారికి ఆర్‌సెటి శిక్షణ ఒక వరం

-జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ ఉచిత శిక్షణలను గ్రామీణ ప్రాంతాల మహిళలు, పురుషులు ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి యం.రఘువరణ్ పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని యూబీఐ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కేంద్రంలో నిర్వహించిన సీసీటీవీ కెమెరా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సెల్ఫ్ సహకారంతో యూబీఐ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణలు గ్రామీణ పేదరిక నిర్మూలనకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు,వారు సొంతంగా స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకోవడానికి బ్యాంకులు,గ్రామ సంఘాల ద్వారా రుణాలు కూడా ఇప్పిస్తామని వెల్లడించారు.అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌సెటి డైరెక్టర్ మూట బాపు,వాణినగర్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఆదిత్య,డీపీఎం ఎస్.రమేష్,ఏపీఎం వి. గంగాధర్,సిబ్బంది ఏ.శ్రీధర్, యం.రాకేష్,కే. వసంత,శిక్షణ పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

శ్రీ సాయి నర్సింగ్ హోమ్‌లో ఆరు కిలోల కణితి తొలగింపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ లో డా.ముస్కు జైపాల్ రెడ్డి, డా.మైత్రి రెడ్డిలు గురువారం అరుదైన శస్త్రచికిత్స చేసి ఓ మహిళ కడుపు నుండి 6కిలోల కణితిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెందిన ఓ మహిళ తీవ్రమైన కడుపునొప్పితో ఆస్పత్రిలో చేరగా, వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కడుపులో కణితి ఉన్నట్లు నిర్ధారించినట్లు తెలిపారు. దీంతో ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించి కణితిని తొలగించామని వివరించారు.

రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

కొడిమ్యాల ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ అందించిన సేవలను, ఆయన హయాంలో అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆయన చేసిన కృషి, సాంకేతిక రంగం అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు, యువతకు అవకాశాలు కల్పించేందుకు చేసిన ప్రయత్నాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం పొందాయని కొనియాడారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో యువత పాత్రను పెంచేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, కొడిమ్యాల సర్పంచ్ జీవన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మాడి స్వామి, గడ్డమీది గంగయ్య, జమాల్‌పూరి రాజేందర్, రమేష్, రవి, రాజు, శ్రీను, రంజిత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ హాస్టల్ దగ్గర జరిగిన విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ట్రాన్స్ కో 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించింది. గత ఏడాది ఏప్రిల్ 28న జరిగిన ఈ ప్రమాదంలో జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలానికి చెందిన హన్మండ్ల వికాస్ రెడ్డి అనే విద్యార్థి మరణించాడు. కాగా, ట్రాన్స్ కో ఇస్తున్న రూ.5 లక్షల చెక్కును గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మృతుని తల్లిదండ్రులు హన్మండ్ల ప్రభాకర్ రెడ్డి,స్వప్నలకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికాస్ రెడ్డి మృతితో ఆ కుటుంబం అనుభిస్తున్న బాధను తీర్చలేకపోయినా, ఇప్పుడు అందిస్తున్న ఐదు లక్షల సాయం వారి కుటుంబానికి కొంతమేర అండగా అండగా ఉంటుందన్నారు. విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు, హాస్టళ్లు, పాఠశాలలు, విద్యార్థులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉండటం, స్తంభాలు దెబ్బతినడం లేదా ఇతర సమస్యలు కనిపిస్తే వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో అల్లగనూరు ఏడీ పి.లక్ష్మిపతి రాజు, ఏఈ వెంకటరెడ్డి, ముస్తాలాపూర్ ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దికుంటలో శ్రీరామ హృదయం కలశం శోభయాత్ర

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని మద్దికుంట గ్రామంలో గురువారం శ్రీరామ హృదయం కలశం శోభయాత్ర అంగరంగ వైభవంగా కన్నుల పండువగా సర్పంచ్ గౌరవ బుర్ర శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో శ్రీరామ హృదయ కలశానికి స్వాగతం పలికి, అత్యంత భక్త పరవశంగా శోభయాత్ర చేపట్టి అభయాంజనేయ ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పాడి పంటలు, పశువులు, ప్రజలు అందరి పై శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి మానకొండూర్ ఇంచార్జ్ మాధవరపు అశోక్ రావు, నమలికొండ రఘురామచార్యులు, కలికుంట్ల శేషాచార్యులు, కేడీసీసీ డైరెక్టర్ బుర్ర శ్రీకాంత్, పాలకవర్గం సభ్యులు, భక్త మండలి సభ్యులు,కోలాట బృందంమహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీంనగర్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

-సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఎన్నికైంది. మొత్తం 34 మంది ప్రతినిధుల నుంచి 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా ఏ. సతీష్, ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా బి. శ్రీనివాస్, బి. వంశీకృష్ణ, ఎన్నికయ్యారు.సెక్రటరీగా సీహెచ్. నర్సింహారావు, జాయింట్ సెక్రటరీగా ఏ. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె. ఓదయ్య, ట్రెజరర్‌గా ఆర్. చంద్ర మోళి, ఎన్నికయ్యారు.యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎం. ప్రవీణ్ రెడ్డి, వి. మల్లేశం, బి. శ్రీధర్ , ఏ. తిరుపతి , కె. మహేష్ , వి. శైలజ ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గం పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

అల్ఫోర్స్ లో గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వినూత్నంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్ ప్రారంభోత్సవానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి అల్ఫోర్స్ ప్రాంగణంలో సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రాండ్ పేరెంట్స్ నుండి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చన్నారు. కుటుంబంలో వ్యవహరించే విధానం,లక్ష్యాలను సాధించే మార్గాలను తెలుసుకొని అవలంబించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రాండ్ పేరెంట్స్ ను ఆదర్శంగా తీసుకొని, వారు తెలిపిన విషయాలను తూచా తప్పకుండా అమలుపరిచి అగ్రగామిగా ఉండాలన్నారు.కార్నివల్‌లో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ కోసం అనేక వినోదాత్మక క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. సీనియర్లు వారి వయసును మర్చిపోయి ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని ఆనందాన్ని రెట్టింపు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో మెగా పశు వైద్య శిబిరం

మానుకొండూరు - ప్రభాతవార్త:

మానకొండూరు మండలం లక్ష్మీ ఫూర్ గ్రామంలో కరీంనగర్ డెయిరి ఆధ్వర్యంలో మెగా పశు వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డెయిరి జీడి కృష్ణమాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడి కృష్ణమాచారి మాట్లాడుతూ గ్రామంలోని 80 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. పాడి రైతులు పశువుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం రామచంద్రరాజు, మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి, గ్రామ పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షురాలు... సెక్రటరీ జయరాజు, సూపర్వైజర్ కుమారస్వామి, వి ఏ లు, రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ పంట సర్వేపై రైతులకు అవగాహన

ఓదెల,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ పంట సర్వేపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం గుండ్లపల్లి రైతు వేదికలో నిర్వహించారు వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సర్వేయర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి క్షేత్రస్థాయి సర్వేయర్‌ను నియమించినట్లు తెలిపారు.సర్వేయర్ గ్రామానికి వచ్చినప్పుడు ప్రతి రెవెన్యూ సబ్ డివిజన్ సర్వే నంబర్‌లో సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. సర్వేయర్ సంబంధిత సర్వే నంబర్ సబ్ డివిజన్ పరిధిలో 20 మీటర్లలోపు చేరినప్పుడు మాత్రమే పంట వివరాలను ఆన్‌లైన్‌లో డిజిటల్‌గా నమోదు చేసే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ ఏడాది ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్‌లో సాగు చేస్తున్న ప్రతి పంటను సర్వే చేయనున్నట్లు తెలిపారు.కాబట్టి రైతులు తమకు సంబంధించిన ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్‌లోని పంట వివరాలను సర్వేయర్ వద్ద తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఏవో భాస్కర్ తెలిపారు.

కరీంనగర్ వార్త

మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామ శివారులో రాజీవ్ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న వంతెన సమీపంలో ఈ నెల 3వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఒక గుర్తుతెలియని మహిళ ఒంటరిగా నిలబడి ఉన్నట్లు సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనుముల నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని ఆ మహిళను సురక్షితంగా పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు. విచారణలో ఆమె పేరు రూపా రాథోర్ (35) అని, ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉధమ్‌సింగ్ నగర్ జిల్లా ఖాటీమా ప్రాంతానికి చెందినట్లు తెలిసింది. భర్తతో జరిగిన గొడవ కారణంగా సుమారు నాలుగు రోజుల క్రితం ఉత్తరాఖండ్ నుంచి వివిధ వాహనాల్లో ప్రయాణిస్తూ కరీంనగర్‌కు చేరుకున్నట్లు ఆమె తెలిపింది. ఆమె భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసుల వాహనంలో కరీంనగర్‌కు తీసుకువచ్చి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శక్తి సదన్‌లో చేర్పించారు. అనంతరం ఆమె తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. పోలీసులు ఆమెను శక్తి సదన్‌లో సురక్షితంగా ఉంచి, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించారు. ఆమె తల్లిదండ్రులు మీరాదేవి, రామ్‌గోపాల్ రాథోర్ ఉత్తరాఖండ్ నుంచి కరీంనగర్‌కు చేరుకోగా, గురువారం వారికి ఆమెను సురక్షితంగా అప్పగించారు. తమ కుమార్తెను సురక్షితంగా గుర్తించి, మంచి వసతులతో భద్రంగా చూసుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులకు రూపా రాథోర్, ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త:ఎట్టి పరిస్తుతుల్లోను మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని, ఆరోగ్య క రమైన జీవన విధా నాన్ని అలవర్చుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ అన్నా రు. డాక్టర్స్ స్ట్రీట్ లోని



ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వ ర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు వివిధ రూపాలలో కొన్నిసార్లు చాక్లెట్, బిస్కెట్ వంటి తినే పదార్థాల ద్వారా కూడా పిల్లలను ఆకర్షించే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలికలు ఆకర్షణలకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని సూచించారు. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ సుందరగిరి సాయికిరణ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూపా రెడ్డి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

నల్గొండ జిల్లాలో కొండ మల్లెపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డినీ అదే పాఠశాలకు చెందిన విద్యార్థులు డే స్కాలర్ గా మార్చారని ప్రిన్సిపాల్ పై కక్ష్యగట్టిన బాలురు 27 కత్తి పొట్లతో దారుణ హత్య చేశారు.ఈ సంఘటనకు నిరసనగా గురువారం. ముస్తాబాద్ మండల కేంద్రములోనీ తెలంగాణ తల్లి వద్ద మండల ములోని రాఘవేంద్ర,శ్రీవాణి పబ్లిక్, మహర్షి,నవజ్యోతి,శ్రీవాణి, బాలమిత్ర, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా శ్రీవాణి పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయులకు ఇలాంటి దుండగుల నుండి రక్షణ కల్పించాలనీ కోరారు.

వారం అన్నారు.. పది రోజులు దాటినా జాబితా లేదు

డబుల్ బెడ్రూంలపై ప్రభుత్వంపై ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి ఫైర్

కమలాపూర్: ప్రభాత వార్త:



కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను.. పేదలకు అప్పగించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కమలాపూర్‌లో సుమారు రూ.20 కోట్లతో నిర్మించిన 394 డబుల్ బెడ్రూం ఇళ్లు సిద్ధంగా ఉన్నా ఇప్పటికీ లబ్ధిదారులకు అందలేదని అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5.04 లక్షలు, మౌలిక వసతులకు రూ.1.25 లక్షలు చొప్పున మొత్తం రూ.4.92 కోట్లు ఖర్చు చేశామని గుర్తు చేశారు.ఇటీవల కమలాపూర్‌కు వచ్చిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు వారం రోజుల్లో లబ్ధిదారుల జాబితా ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ 10 రోజులు దాటినా జాబితా రాలేదని, ప్రొసీడింగ్స్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.“పేర్లు ప్రకటించినా ఉండే పరిస్థితి లేదు“ఇళ్ల సముదాయంలో రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ పనులు ఇంకా పూర్తి కాలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. అనేక ఇళ్లలో అద్దాలు, తలుపులు, బాత్రూమ్ ఫిట్టింగులు సరిగా లేవని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలను ఇళ్లలోకి ఎలా పంపుతారని ప్రశ్నించారు. కమలాపూర్‌తో పాటు గూడూరులో 50, మరిపల్లిగూడెంలోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపారు.కేసీఆర్ నిర్మించిన ఇళ్లకు ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రులు ఆయన పేరు కూడా ఎత్తలేదని, ఇది రాజకీయ కుట్ర అని మండిపడ్డారు.

లంచాల ఆరోపణలపై విచారణ జరపాలి

డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆడియోలు వస్తున్నాయని, ఈ ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇళ్లు నిజమైన పేదలకే ఇవ్వాలని, అనర్హులకు ఇస్తే ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు, మహిళల హామీలు సహా కాంగ్రెస్ ఇచ్చిన అన్ని వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. కమలాపూర్, గూడూరు, మరిపల్లిగూడెం ఇళ్ల జాబితాలను వెంటనే ప్రకటించి, మౌలిక వసతులు పూర్తి చేసి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో టి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, కమలాపూర్ మండల సీనియర్ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌రావు, తక్కలపల్లి సత్యనారాయణరావు , ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు నవీన్, లక్ష్మణ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజేష్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మా పొలాలకు వెళ్ళే దారి ధ్వంసం చేయకండి

ఇసుక ట్రాక్టర్‌లు నడపకండి..గొల్లపల్లి రైతుల ఆవేదన

వీణవంక ప్రభాత వార్త: మా పంట పొలాలకు వెళ్ళే దారిని మా స్వంత స్థలాలను వదిలి,స్వంత డబ్బుల తో దారిని నిర్మించుకొన్నామని,అట్టి దారి ద్వారా సాండ్ టాక్స్ ట్రాక్టర్ల లో ఇసుక రవాణా చేస్తే దారి ధ్వంసం అవుతుందని,వెంటనే ట్రాక్టర్ల ద్వారా రవాణ ను ఆపాలని మండలములోని చల్లూరు పరిధిలోని గొల్లపల్లి రైతులు ఎద్దు రాయమల్లు, నేదురి రాజయ్య,బండ రాజయ్య,బండి ఓదెలు,ఎల్ముల సంతోష్ లతో తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం గొల్లపల్లి రైతులు విలేకరులతో మాట్లాడుతూ మా ఊరి నుండి మానేరు వాగు వరకు మా పంటల పొలాలు ఉన్నాయని,ఆ భూములకు వెళ్లాలంటే గతములో ఇబ్బందిగా ఇరుకు దారి ఉండేదని,దారి కోసం అందరం కొంత స్థలాలను వదిలి ట్రాక్టర్లు,ఎడ్ల బండ్లు వెళ్లాడని స్వంత ఖర్చులతో దారి నిర్మించుకొన్నామన్నారు. ఇసుక ట్రాక్టర్ లకు గతములో ఇసుక రీచ్ వెళ్ళే దారి ఉందని,దాని ద్వారా రవాణ జరుపుకోవాలని సూచించారు.....గతములో ఇంటి గోడను ఢీకొట్టిన ట్రాక్టర్.....అధికారులు మాకు సహకరించాలి.....గతములో మానేరు నుండి అక్రమంగా ఇసుక రవాణ చేసుకొనే ఇదే చల్లూరు గ్రామస్థులు పోలీస్ లు పట్టుకోవడానికి రావడంతో తప్పించుకున్న ట్రాక్టర్ యజమాని లేదా డ్రైవర్ గోడను ఢీకొట్టడంతో గోడ కూలిపోయిందని వారు వాపోయారు.దేశానికి అన్నం పెట్టే రైతన్న సూక్తి దృష్టిలో ఉంచుకొని రైతు సంక్షేమం కోసం రెవెన్యూ,పోలీస్ , మైనింగ్ అధికారులు మాకు సహకరించాలనీ కోరారు.



రూపారెడ్డి హత్యకు నిరసనగా కోవత్తులతో ర్యాలీ

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

నల్గొండ జిల్లాలోని కొండమల్లెపల్లి నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా జమ్మికుంట ట్రస్మా, ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం గాంధీ చౌక్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రైవేటు స్కూల్ సిబ్బందిపై దాడులను నివారించే చట్టం తేవాలని ప్రతినిధులు డిమాండ్ చేశారు. రూపారెడ్డి హత్యకు నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంధుకు పిలుపు ఇస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా బాధ్యులు డా. పుల్లూరి సంపత్ రావు, ముసిపట్ల తిరుపతి రెడ్డి, కే.ఎస్. బెన్నీ, ఏనుగు రమణారెడ్డి, గూడూరి రఘుపతి రెడ్డి, ఫాదర్ షారోను రెడ్డి, నాయినేని సుధాకర్ రావు, సిజ్జు జార్జ్, అంకూస్,





ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెహమాన్ లతో పాటు ఎనభై మంది టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వం సూచించిన పంటల సాగుకే ప్రాధాన్యం పేర్లను నమోదు చేసుకోవాలని ఏడీఏ సునీత సూచన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రభుత్వం సూచించిన ఏడు రకాల పంటలను సాగు చేసే రైతులు వెంటనే తమ పేర్లను వ్యవసాయ శాఖ వద్ద నమోదు చేసుకోవాలని హుజురాబాద్ ఏడీఏ జి. సునీత సూచించారు. గురువారం హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలో ఖిఆత్మఖి ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ... రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, నాణ్యమైన నానో ఎరువులు, జీవన ఎరువులను వినియోగించాలని సూచించారు. జీవ నియంత్రణ పద్ధతులపై రైతులు పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే వరికి ప్రత్యామ్నాయంగా దీర్ఘకాలిక వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని, దీనికి ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, కోతుల బెడద తక్కువగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ గ్రామ సర్పంచ్ కాల్వల సంపత్, హుజురాబాద్ డివిజన్ ఆత్మ చైర్మన్ సమ్మిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, ఏఈఓ సౌమ్య, ఏటీఎం స్రవంతి, ఉప సర్పంచ్ పాకాల నారాయణరెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



మండల కేంద్రంలో.. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొదితల ప్రణవ్ ల ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదని, భారతదేశాన్ని భవిష్యత్తు వైపు నడిపించాలని కలలు కన్న దూరదృష్టి కలిగిన నాయకుడని, యువతపై అపారమైన నమ్మకంతో, దేశ అభివృద్ధిలో యువతకు కీలక పాత్ర ఉండాలని విశ్వసించారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, పెద్ది శివకుమార్, ఎక్కేటి సంజీవరెడ్డి, కళ్లెం సత్యనారాయణరెడ్డి, ఏలేటి రఘుపతి రెడ్డి, కనుమల్ల సంపత్, ఎక్కేటి మధుసూదన్ రెడ్డి, గొడుగు మానస, వంగ రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, జిల్లెల్ల సందీప్ రెడ్డి, బండి మల్లయ్య, గోరుకుంట్ల స్వామి, రావుల రాజబాబు, మారేపల్లి వంశీ, ఎండి లాల్ మహ్మద్, కొప్పుల మల్లారెడ్డి, దాసరి తిరుపతి, మురహరి రాజు, జిల్లెల్ల దేవేందర్ రెడ్డి, జిల్లెల్ల రాంప్రసాద్, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, దార నరేష్ లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాన్ని జమ్మికుంట పట్టణంలో మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు దూర దృష్టితో ఆలోచించిన మహా నాయకుడు యువభారత ఆకాంక్షలకు ప్రతిదీగా నిలిచిన భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ కంప్యూటర్ టెలి కమ్యూనికేషన్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలను ప్రోత్సవం అందిస్తూ భారతదేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించడం గ్రామీణ భారత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం దేశ ఐక్యత మరియు సమగ్ర అభివృద్ధి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పరశురాం రావు, టి పి సి సి ఎగ్జిక్యూటివ్ నెంబర్ సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిలు పొనగంటి రవీందర్, దొడ్డి శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ శ్రీపతి నరేష్, చందా రాజు, పొనగంటి విష్ణు, దిడ్డి రామ్మోహన్, కుతాడి తిరుపతి, యాట్ల అశోక్, ఎగిత అశోక్, నాయకులు పూదరి శివకుమార్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బండి పవన్, ఎండి సలీం, బొంగాని వీరన్న, పూరెల్ల రాకేష్, పిట్టల రమేష్, పంజాల అజయ్, పాత ప్రసాద్, యం డి సలీం పాషా, గుర్రం ప్రవీణ్, కుమార్, రాజు కుమార్, పాతకాల ప్రవీణ్, జఫానీయ, నర్సయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.



యువతకు ఓటు హక్కు, సాంకేతిక విప్లవం రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



పెద్దపల్లి, ప్రభాతవార్త:దేశంలో సాంకేతిక విప్లవం, యువతకు ఓటు హక్కు కల్పించడం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ వారికి ఎన్నో అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలక పాత్ర ఇచ్చారని తెలిపారు. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. నేడు చూస్తున్న సమాచార సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన దూరదృష్టి కారణమని వెల్లడించారు. గ్రామీణ భారత అభివృద్ధికి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడటానికి 73, 74వ రాజ్యాంగ సవరణలు తెచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మాల్యూరి కమల్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్, కౌన్సిలర్లు, పట్టణ, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత పాటించి ఖాళీలను భర్తీ చేయాలి

పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన సిపిఎం నాయకులు

ఉద్యోగాలు భర్తీ చేయకుంటే విస్తృత ఉద్యమాలు చేపడతామని కల్లెపల్లి అశోక్ హెచ్చరిక



పెద్దపల్లి, ప్రభాతవార్త:నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని ఆ పార్టీ జిల్లా నాయకుడు కల్లెపల్లి అశోక్ హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలను నమ్మి నిరుద్యోగులు ఓట్లు వేశారని, కానీ అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పక్కనబెట్టి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వీలుగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 తో పాటు డిఎస్సీ, పోలీస్ నియామకాలను కాలపరిమితితో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నోటిఫికేషన్లు ఆలస్యమై వయస్సు దాటిపోయిన నిరుద్యోగ అభ్యర్థులకు ప్రత్యేకంగా వయోపరిమితి సడలింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి అభ్యర్థులకు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, హాస్టల్ సదుపాయం కల్పించడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ భృతిని తక్షణమే విడుదల చేయాలన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా తన పరిధిలోని రైల్వే, బ్యాంకింగ్, పోస్టల్, రక్షణ శాఖలతో పాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లోని లక్షలాది ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లీకేజీలు, అక్రమాలకు తావులేకుండా నియామకాల్లో పారదర్శకత పాటించాలని, హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపెల్లి రవీందర్, జి. జ్యోతి, జిల్లాల ప్రశాంత్, మొదంపల్లి శ్రావణ్, ఆర్ల సందీప్, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి నవీన్, ఆదికృష్ణ, బర్లా రాకేష్, సూరజ్, రాహుల్, లక్ష్ మణ్, మారుతి, అభిలాష్ ఉన్నారు.

పాఠశాలలో పిల్లలకు ఉచిత షూలు పంపిణి

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి ఎంఈఓ సిరిమల్ల మహేష్,ఉచిత షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు మెరుగైన, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలని వారు తెలిపారు, ఉప సర్పంచి మేడి అశోక్, పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్, మాజీ ఉపసర్పంచి గుడ్ల సంపత్, వార్డుసభ్యులు ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు , పలువురు పాల్గొన్నారు.

బోనస్ ప్రకటించిన ఏడు రకాల సన్న వడ్లు ఆన్లైన్ నమోదు చివరి తేదీ సెప్టెంబర్ 10

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 7 రకాలు సన్న రకం వరి విత్తనాలను తీసుకున్న రైతులు సెప్టెంబర్ 10 వ తేదీ లోపు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష ఒక ప్రకటనలో తెలిపారు.రైతు సోదరులు పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డ్,విత్తన కొనుగోలు చేసిన రశీదు,తీసుకొని సంబంధిత విత్తన దుకాణంలో సంప్రదించాలి అని అన్నారు.రైతులు విత్తన దుకాణాల్లో కాకుండా ప్లాంట్,రైతు దగ్గర విత్తనం తీసుకొని విత్తుకున్న రైతు గ్రామ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఆన్లైన్ లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే బోనస్ అమౌంట్ వర్తిస్తుందని కావున రైతులు ఎవరైనా నమోదు చేసుకోకుంటే సంబంధిత విత్తన డీలర్ దగ్గర సెప్టెంబర్ 10 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని సూచించారు.

వైద్య సేవల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ సూచన

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన 40 మంది వైద్య సిబ్బందిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైద్యులతో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందుబాటు పెరిగి, రోగులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశముందని తెలిపారు.నియమితులైన వారిలో ఒక ప్రొఫెసర్, 17 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ముగ్గురు సీనియర్ రెసిడెంట్లు, 19 మంది ట్యూటర్లు ఉన్నారు. సైకియాట్రీ విభాగంలో డా. పవన్‌కుమార్‌ను ప్రొఫెసర్‌గా నియమించారు. ఫోరెన్సిక్ మెడిసిన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, ఎమర్జెన్సీ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఓబీజీవై, యూరాలజీ, బయోకెమిస్ట్రీ, ఆఫ్తాల్మాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ తదితర విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించారు. అలాగే ఎమర్జెన్సీ మెడిసిన్, పీడియాట్రిక్స్ విభాగాల్లో అసోసియేట్ ప్రొఫెసర్లను నియమించారు.ముగ్గురు సీనియర్ రెసిడెంట్లతో పాటు అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల్లో ట్యూటర్లను నియమించడం ద్వారా వైద్య విద్య, వైద్య సేవలు మరింత మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు.గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు ప్రధాన వైద్య కేంద్రంగా సేవలందిస్తోందని, వైద్యులు, సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నియామకాలు చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా వైద్యులు సేవాభావంతో పనిచేయాలని, ప్రతి రోగికి సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ నియామకాలతో అత్యవసర సేవలు, ప్రత్యేక వైద్య విభాగాలు, వైద్య విద్యా బోధన వ్యవస్థ మరింత బలోపేతం కానున్నట్లు వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



మొట్లపల్లిలో ఫారం పాండ్ నిర్మాణానికి శ్రీకారం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫారం పాండ్ నిర్మాణ పనులకు మొట్లపల్లి గ్రామంలో శ్రీకారం చుట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వి.బి.జి. రామ్‌జీ జలసిరి కార్యక్రమంలో భాగంగా 'ఇంటికో ఇంకుడు గుంత.. పంటకో పంట గుంత' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.మొట్లపల్లి గ్రామానికి చెందిన చోప్పరి స్వామి వ్యక్తిగత వ్యవసాయ భూమిలో ఫారం పాండ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ తులా మనోహర్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలమట్టాలను పెంచేందుకు పంట గుంతలు, ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామంలోని రైతులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు, పంట గుంతలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మల సుమలత, వార్డు సభ్యులు శంకరమ్మ, వసంత, మానస, రాజేశం, రమేష్, సంపత్, పోచాలు, శారద, రమేష్, పంచాయతీ కార్యదర్శిజి.మహేందర్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ఆది శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ బెజ్జాల సంపత్, ఏపీఎం లవకుమార్, సీసీ ఉపేంద్ర, సీఏలు రాణి, ఉమ, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

అంతర్గాం, ప్రభాత వార్త :



అంతర్గాం మండల కేంద్రం లోని ప్రధాన కూడలి వద్ద గురువారం దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్ లు మాట్లాడారు. చిన్న వయస్సులో ప్రధాని పదవిని చేపట్టిన రాజీవ్ గాంధీ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి అనేక రంగాలలో యువతకు పెద్దపీట వేశారని కొనియాడారు. దేశంలో సాంకేతిక రంగ అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి ఐ టి రంగాన్ని అభివృద్ధి చేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఘనత రాజీవ్ గాంధీ కే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలోసర్పంచ్ లు అంగోతు రవి కుమార్,కొలిపాక చంద్రా రెడ్డి, దారవేణి పరమేష్ కాంగ్రెస్ నాయకులు ఆవుల గోపాల్ యాదవ్, సంఘనవేణి శేఖర్,పానగంటి సత్తయ్య, ఇండబిల్లి రవీందర్, బోడకుంట సంతోష్, గజ్జెల నాగరాజు, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



నవ భారత నిర్మాత, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవ భారత నిర్మాణానికి పునాది వేసిన నాయకులు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ గారని కొనియాడారు. దేశంలో టెలికాం, కంప్యూటర్ రంగాల ఆధునీకరణకు పునాది వేసి సమాచార సాంకేతిక పితామహుడిగా పేరు గావించిన వ్యక్తని, దేశంలో ఓటు వేసే కనీస వయస్సు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత ఆయనేదనన్నారు. జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టి జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించి దేశంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని కృషి చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ అని దేశం ఇప్పుడు ఇంతలా పురోగతి చెందడానికి ఆయన అప్పుడు తీసుకు వచ్చిన సంస్కరణల వల్లనే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, వివిధ గ్రామ సర్పంచ్ లు గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల జగన్, పెద్దేల్లి సురేష్, మున్సిపల్ కౌన్సిలర్స్ కొట్టే సునిత ఆశోక్, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, కడారి శంకర్,వివిధ గ్రామాల ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు సింగిల్ విండో పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలక వర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రూపా రెడ్డి హత్యకు నిరసనగా పాఠశాలల కొవ్వొత్తుల ర్యాలీ

చొప్పదండి,ప్రభాతవార్త:



నల్గొండ జిల్లాలో జరిగిన పాఠశాల కరస్పాండెంట్ రూపా రెడ్డి దారుణ హత్యకు నిరసనగా చొప్పదండి ట్రస్మా ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు అందరూ కలిసి గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తెలంగాణ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ట్రస్మా అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఘటనకు కారకులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇట్లాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు ఉపాధ్యాయునిలకు తగిన రక్షణ కల్పించాలని పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని పిల్లలు ఫోను చూస్తూ చెడు అలవాట్లకు లోనవుతున్నారని ఫోన్ చూస్తున్నప్పుడు పిల్లలను గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కనకరాజు లక్ష్మారెడ్డి, నరేందర్, రాకేష్ రెడ్డి, రవికుమార్, లింగారావు, చొప్పదండి మండల అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

సన్న రకం విత్తనాలపై ఏఈఓల వద్ద నమోదు చేసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి మమత



చొప్పదండి,ప్రభాతవార్త: ప్రభుత్వం సూచించిన 7సన్న వరి రకాలు బిపిటి 5204, కె ఎన్ ఎం 1638, ఆర్ ఎన్ ఆర్ 15048, కే ఎన్ ఎం 7715,డబ్ల్యు జి ఎల్44, హెచ్ ఎం టి సోనా, జైశ్రీరామ్ స్వంత విత్తనం వేసుకున్న రైతులు ఏ ఈ ఓల ద్వారా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మమత కోరారు. ఆగస్టు 21, 22 తేదీలలో చాకుంట, రాగం పేట, చొప్పదండి 24వ తేదీ అర్నకొండ, భూపాలపట్నం, గుమ్ములాపూర్, చొప్పదండి, కాట్నపల్లి, 27వ తేదీ భూపాలపట్నం, రేవెల్లి, చిట్యాలపల్లి, సాంబయ్య పల్లి, కొలిమి కుంట గ్రామాలు, 29న వెదురుగట్ట, మంగళపల్లి, పెద్ద కుర్మపల్లి, కోనేరుపల్లి గ్రామాలలో వ్యావసాయ విస్తరణ అధికారులు తమ పరిధి గ్రామంలోకి వస్తారని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన 7రకాల సన్న రకం వరి విత్తనం సాగు నమోదుకు కాంపెయిన్ చేస్తారన్నారు. కావున రైతులు తమ సొంత విత్తనం వేసుకున్న వారు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రం నింపి సంతకం చేసి తమ ఏఈఓ అందించగలరు. ఇంతకు ముందు ప్రైవేటు విత్తన డీలర్ల వద్ద నమోదు చేయించుకుని ఉంటే ఎ ఇ ఒ వద్ద నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

చందుర్తి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై తాహసిల్దార్‌కు ఫిర్యాదు

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో దీక్షిత ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ పై బండపల్లి ఎంపీటీసీ గడ్డం రణధీర్ రెడ్డి చందుర్తి తహసిల్దార్ భూపతికి గురువారం ఫిర్యాదు చేశారు. స్థానిక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఒక్కొక్క సిలిండర్ పై ఏడు రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఈ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగ దారుల ఓటిపి కి సంబంధం లేకుండా కొంతమందికి సిలిండర్లను విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు,

మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా కొనసాగాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో ముందుకు తీసుకెళ్లాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లురీ సరిత శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం చొప్పదండి పట్టణంలోని తొమ్మిదవ వార్డులో కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరంగా ముందుకు తీసుకువెళ్లాలని, వాతావరణ పరిస్థితులను అర్థం చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పట్టణంలోని ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, విండో డైరెక్టర్ మారు తిరుపతిరెడ్డి, అనుమల సత్యం తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనానికి నేడు శంకుస్థాపన

మల్యాల, ప్రభాతవార్త:మల్యాల మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి మంజూరైసొంత భవనం నిర్మాణానికి శుక్రవారం రాష్ట్ర మంత్రులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ లు శంకుస్థాపన చేయను న్నారు, మల్యాల లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుండగా, సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ స్థానికంగా ప్రభుత్వం స్థలం అందుబాటులో లేకపోవడంతో గత్యంతరం లేక మల్యాల నుండి క్రాస్ రోడ్డు వెళ్లే దారిలోని వరద కాలువ సమీపంలో రిజిస్ట్రార్ కార్యాలయ సముదాయ నిర్మాణానికి ఒక ఎకరం స్థలాన్ని అధికారులు కేటాయించినట్లు తెలిసింది,ఇదిలా ఉండగా ,మల్యాల సబ్ రిజిస్ట్రార్ భవనం తో పాటు మెట్ పల్లి కి మంజూరైన కార్యాలయాలకు కూడా జగిత్యాల లోని ధరూర్ క్యాంపులో ఒకే చోట ఏర్పాటుచేసిన శిలాఫలాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిసింది.

చొప్పదండి వార్త

మల్యాలలో సోనియా గుడి వద్ద రాజీవ్ జయంతి వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని రాజీ వ్ గాంధీ 82వ జయంతి వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్యాల లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తా లో గల సోనియా గాంధీ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో మల్యాల, నూకపల్లి, పోతారం సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కొల్లూరి గంగాధర్, మానాల సర్పంచ్ పాపారావు, రాంపూర్ సర్పంచ్ బద్దం సంధ్య తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మరాఠీ సత్తన్న, తైదల గణేష్ , ఎడపల్లి మల్లన్న,శనిగరపు తిరుపతి, ముత్యాల నరసింహారెడ్డి, కోల రాజేశ్, ముద్దం శ్రీనివాస్ ,నాగులపేట సంజీవ్, కంటే అరుణ్, కొండబత్తిని అనిల్, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుస వెంకన్న, బీవీ రమణ, మురళి పాల్గొన్నారు,

అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

గంగాధర,ప్రభాతవార్త:

గంగాధరలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు తెలుగు సబ్జెక్టులో ఖాళీ ఉన్నాయని తెలిపారు.పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55శాతం (ఓసి,బిసి),50 శాతం(ఎస్సీ,ఎస్టీ) మార్కులు ఉండి నెట్, సెట్, పిహెచ్డి, టీచింగ్ లో అనుభవం ఉన్నవారికి వెయిటేజీ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 22 ఆగస్టు 2026 రోజున సాయంత్రం నాలుగు గంటల లోపు బయోడేటా తో పాటు దరఖాస్తులను ఎస్ఆర్ఆర్ కళాశాల ఆఫీసులో సమర్పించగలరు. ఇంటర్వ్యూలను 24 ఆగస్టు 2026 సోమవారం ఉదయం 10 గంటలకు ఎస్ఆర్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ (అట నామస్)కళాశాలలో నిర్వహించబడును. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూకు హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

భగవంతుని దీవెనలు కార్యకర్తలపై ఉండాలి

-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త:ప్రజలు, కార్యకర్తలు, నాయకులపై భగవంతుని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు గురువారం చొప్పదండి మాజీ వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందు పవిత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం పూర్తిచేసుకుని, పవిత్ర మైన తిరుమల ప్రసాదం ఎమ్మెల్యే సత్యం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

వేములవాడలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే తప్పేంటి ?

వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి
మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వ్యాఖ్యల పై కౌంటర్
వేములవాడలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే తప్పేంటని, అక్రమ నిర్మాణంపై ప్రశ్నిస్తే తాము అవినీతి చేశామని ఎదురు దాడి చేస్తున్నారని వేములవాడ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు.వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు కీలక వ్యాఖ్యలు చేశారు.గతంలో అవినీతి చేశారంటూ తనపై వచ్చిన ఆరోపణలను ఆమె ఖండించారు.అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించడం తప్ప అని అన్నారు. గత ప్రభుత్వంలో మునిసిపల్ లో ఎలాంటి తప్పు చేయలేదని మాధవి రాజు స్పష్టం చేశారు. చేపూరి మధుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, కావాలనే బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.దమ్ము, ధైర్యం ఉంటే తమ హయాంలో జరిగిన అవినీతిని బయటపెట్టాలని సవాల్ చేశారు. అవగాహన లేని మాటలు మాట్లాడి ప్రజల ముందు చులకన కావద్దని,24వ వార్డులో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చింది ఎవరు అంటూ ప్రశ్నించిన మాధవి



రాజు.. బఫర్ జోన్‌లో ఉన్న ఇళ్లను కూల్చివేస్తామని గతంలో చెప్పి, ఇప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.35 నుంచి 40 మందికి నోటీసులు ఇచ్చి వారి ఇళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమకు అనుభవం ఉంది కాబట్టే అవినీతిపై ప్రశ్నిస్తున్నామని,ప్రజల ఆశీర్వాదంతో ఐదుసార్లు గెలిచామని, 9, 10వ వార్డు ప్రజలే తమకు దేవుళ్లని పేర్కొన్నారు.తనపై ఆరోపణలు చేస్తున్న వారు దమ్ముంటే వాటిని నిరూపించాలని మాధవి రాజు సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్, వాసాల లావణ్య శ్రీనివాస్, నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి, నిమ్మచెట్టి విజయ్,గూడూరి మధు, కొండ నరసయ్య, కనకయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ప్రభాత వార్త కోనరావుపేట:

యువతకు ఓటు హక్కు, మహిళలకు రిజర్వేషన్లు అందించిన మహానాయకుడు రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మానుక సత్యం అన్నారు గురువారం మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నేడు దేశం కంప్యూటర్, డిజిటల్, టెలికాం రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందంటే దానికి మూలకారకుడు రాజీవ్ గాంధీ అని వారు అన్నారు. అత్యంత పిన్న వయస్సులోనే దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టి, 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొనేలా భారత్‌ను తీర్చిదిద్దారని, నాటి ఆయన ఆలోచనా విధానమే



నేటి సమాచార విప్లవానికి పునాది వేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మస్కూరి కాశీరాం పన్నాల లక్ష్మారెడ్డి పశువుల పోచయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫిరోజ్ పాషా. గొట్టే రుక్మిణి మార్కెట్ డైరెక్టర్లు సింగల్ విండో డైరెక్టర్లు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆలయ ప్రతిష్ఠకు భంగం వాటిల్లకుండా వ్యాపారులు సేవలు అందించాలి

వేములవాడ భీమేశ్వర ఆలయ ప్రాంగణ
షాపుల యజమానులతో ఈవో భేటీ
నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రత తప్పనిసరిగా
పాటించాలని ఆదేశం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ముందర వ్యాపారాలు సాగిస్తున్న ప్రైవేట్ షాపుల నిర్వాహకులకు రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి కీలక సూచనలు చేశారు. ఆలయ ఈవో గురువారం షాపుల నిర్వాహకులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి భక్తులకు అందించే సౌకర్యాలపై చర్చించారు. ఆలయానికి వచ్చే భక్తులకు విక్రయించే ప్రతి వస్తువు నాణ్యమైనదిగా ఉండాలని, ఆహార పదార్థాల తయారీ, విక్రయాల్లో అత్యుత్తమ పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. భక్తుల పట్ల అనుచితంగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వక వైఖరిని ప్రదర్శించాలని, ఆలయ ఖ్యాతిని పెంచేలా ప్రైవేట్ షాపుల యాజమాన్యాలు వ్యవహరించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు వ్యాపారులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, పీఆర్ఓ పెరిక శ్రీనివాస్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, నులిగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అజయ్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ , విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

చందుర్తి: ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని. పిఆర్సి అమలు,సీపీస్ రద్దు,హెల్త్ కార్డ్స్ ,బదిలీలు తదితర ఉపాధ్యాయ ,విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో అసెంబ్లీ ని ముట్టడిస్తామనిరాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బూర సదానందం డిమాండ్ చేశారు.చందుర్తి మండల డీటీఏఫ్ శాఖ అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులు గుడిమల్ల సురేష్,మెట్ట మహేష్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకొని



ఉపాధ్యాయుల నుండి సభ్యత్వాన్ని తీసుకున్నామని డీటీఏఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి మాట్లాడుతూ 2003 డీఏస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంగళగిరి చక్రపాణి,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గుండబోయిన శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిలర్ అంబటి శంకర్,జిల్లా కౌన్సిలర్లు కొమ్ముల జనార్ధన్,ములుకుంట్ల శ్రీనివాస్, గరిపెల్లి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి వేములవాడ లో ఘనంగా నిర్వహించారు. తిప్పాపూర్ బస్టాండ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే



ఉందని విశ్వసించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలకమైన పాత్ర కల్పించి భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మధు తో పాటు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు



సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
బోయినపల్లి లోని చౌక ధరల దుకాణంలో ఆకస్మిక తనిఖీ



బోయిన్‌పల్లి ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు.మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ, ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు గురించి ఆరా తీశారు.. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.తనిఖీలో తహసీల్దార్ షరీఫుద్దీన్, తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డకు చేయూత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ధర్మారం గ్రామంలో రజక కుటుంబానికి చెందిన నిరుపేద మహిళ నేరేళ్ల జమునకు పెళ్లి కానుకగా ముదిరాజ్ సంఘం యువజన సంఘం నాయకులు డ్రెస్సింగ్ టేబుల్‌ను అందజేశారు. జమున తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో పెళ్లికి చేయూతనందించినట్లు తెలిపారు. ఇక్కడ ముదిరాజ్ జిల్లా మాజీ అధ్యక్షుడు అన్నబోయిన సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు పడిగె విజయ్, వేంకటేష్, అభిషేక్, రమణ, మహేష్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

భూక్యరెడ్డితండాలో వైద్య శిబిరం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని భూక్యరెడ్డి తండాలో పీహెచ్‌సీ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తండాలోని గిరిజనులకు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమున్న వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం వర్షాకాలంలో నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలను వివరించారు. ఇక్కడ సర్పంచ్ బానోతు నరేష్‌నాయక్, వైద్య సిబ్బంది ఉన్నారు.



రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం
కేశనపల్లిలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. గురువారం ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం చొప్పరి సదానందం మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప నాయకుడిగా పేరుగాంచిన రాజీవ్ గాంధీ దేశ పురోగతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు ఎన్నో అవకాశాలను కల్పించారని అన్నారు. కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలక పాత్ర ఇచ్చారని తెలిపారు. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన దూరదృష్టి కారణమని తెలిపారు. గ్రామీణ భారత అభివృద్ధికి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడటానికి 73, 74వ రాజ్యాంగ సవరణలు తెచ్చారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాపెల్లి రాజయ్య, కొట్టే అన్నపూర్ణ ఉపేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, ఉప సర్పంచులు సింగనవేన సదయ్య, కలవెన సమ్మక్క చేరాలు, వార్డు సభ్యుడు గుట్ల ఓంకార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నివాళులర్పించిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుతొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



భారతమాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గురువారం రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లో మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూదేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు, సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ప్రపంచపటంలో ముందు వరుసలో నిలబెట్టేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, యువతకు ఓటు హక్కు వయస్సును తగ్గించడం, ఐటీ రంగానికి పునాదులు వేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ జయంతి వేడుకల్లో రోడ్డబావు, మైదం వరప్రసాద్, ఆరెల్లి కొమురయ్య గౌడ్, సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, వీరగోని శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, కాలేశ్వర ఆలయ డైరెక్టర్ కాటం సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ నాయక్,బోగే ప్రకాశ్ , అవినాష్ గౌడ్, కేక్కర్ల స్వరూప, తోగరి చంద్రయ్య, రేండ్ల కృష్ణమూర్తి, తీగల సదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది

ప్రిన్సిపాల్ కోట ఉష



మంథని రూరల్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచితంగా నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, కాలేజీ బ్యాగులు, షూస్ అందజేస్తోంది. ఇందులో భాగంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురకు ప్రిన్సిపాల్ ఉష ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉష మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఉచితంగా నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్, బ్యాగులు, షూస్ అందజేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే విద్యార్థుల సౌకర్యార్థం త్వరలో కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రారంభం కానుందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషతో పాటు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని జిఎం కు వినతి



రామగిరి ప్రభాతవార్త రామగుండం ఆర్ జి త్రీ ఏరియాలో ప్రైవేట్ సెక్యూరిటీ పాత కాంట్రాక్టర్ శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ రవికుమార్ కార్మికులకు 15 రోజుల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ జి త్రీ జిఎం సుంకర మధుసూదన్‌కు గురువారం ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు వినతిపత్రం అందజేశారు. ఆర్ జి త్రి ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీ పాత కాంట్రాక్టర్ శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ సర్వీసెస్ నాగాండ్ల రవికుమార్ వద్ద పనిచేసిన సెక్యూరిటీ కార్మికులకు గాను తేదీ01042026నుండి 154 2926 వరకు 15 రోజులు నడిచిన పాత టెండర్ లోని వేతనాలు నేటికీ చెల్లించ లేదని ఇట్టి విషయాన్ని 04062026 తేదీన రాతపూర్వకంగా మా సంఘం ద్వారా తెలియపరిచామని అయినా కానీ ఇప్పటివరకు వేతనాలు చెల్లించ లేదని కావున ప్రిన్సిపల్ ఎంప్లాయర్ గా సింగరేణి ఆర్ జి త్రీ యాజమాన్యం బాధ్యత తీసుకొని కాంట్రాక్టర్ బిల్లు నుండి ఈ సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో ఐఎఫ్టియురాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల వెంకన్న, సెక్యూరిటీ కార్మికులు మొసలి రమేష్, వడ్లకొండ కుమారస్వామి, కుర్ర హరీష్, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని కాంగ్రెస్ పారుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బోడ బాబు తండ్రి బోడ సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మరణించగా, గురువారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి సంపత్, జిల్లా జనరల్ సెక్రెటరీ అంబటి చంద్రమోళి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీక శంకర్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన అవసరం

ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె.అనూష



ముత్తారం, ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయం, సస్యరక్షణ పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె.అనూష పేర్కొన్నారు. గురువారం ముత్తారం రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జె.అనూష మాట్లాడుతూ బయో ఫెర్టిలైజర్స్ వినియోగం, వరిలో సన్న రకాల సాగు, నానో ఫెర్టిలైజర్స్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అర్హులైన రైతులకు వంద శాతం సబ్సిడీతో నానో యూరియాను పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ రంగాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదాడి రవీందర్ రావు, ఏఈఓ కె. మనీషా, స్థానిక రైతులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి

విశ్వకర్మ రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు సంతోష్ చారి

మంథని ప్రభాతవార్త: విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని విశ్వకర్మ రాష్ట్ర మహాసభ అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి అన్నారు. గురువారం పట్టణ విశ్వబ్రాహ్మణ వీధిలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో విశ్వకర్మ పంచదాయిల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తుల సమస్యల పరిష్కారానికి, రాజకీయముగా ఎదగాలి అని సూచించారు. మారుమూల ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్న పంచదాయి కుటుంబములు, ఎదుర్కొనే సమస్యలు కూలంకాశం గా వివరించి అందరు ఐకమత్యంతో ఉండాల అని సూచించారు. ఈ సమావేశంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు జంబోజు సమ్మయ్య, నాగుల్ల మల్యాల. రాజమోళి, జిల్లా ఉపాధ్యక్షులు మోదుంపురం విజయ్, ములుకల్ల రాజశేఖర్, విశ్వబ్రాహ్మణ పెద్దలు పూసల. బాలాజీ,కొత్తవడ్ల. రాజేశం, కనపర్తి. సత్యనారాయణ, మియపురం, భద్రయ్య, గర్రెపల్లి. రాజావీరు సమ్మయ్య మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.



ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

గొల్లపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త):

మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గొల్లపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్న మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక సాంకేతికత, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. దేశ ప్రగతి కోసం ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.తెలంగాణ లో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్ ప్రాజెక్ట్ గానే మిగిలిందని విమర్శించారు. అలాగే డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో కాలయాపన చేశారే తప్ప పేదలకు ఇళ్లు అందించలేదని, అర్హులైన వారికి రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు.ప్రజా పాలన ప్రభుత్వం లో ఏర్పడ్డ రెండేళ్లలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు,చేయూత లో పింఛన్లు



మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని గంగన్న పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ , గొల్లపల్లి ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కట్ట లక్ష్మణరావు ,అత్తెన శివయ్య,సర్పంచులు మ్యాక స్వామి,మాజీ సర్పంచులు రెవెల్ల లింగయ్య,సత్యనారాయణ, చిర్ర గంగాధర్,శనిగరపు మల్లేశం,మాజీ ఉప సర్పంచ్ కస్తూరి హరి కిరణ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు చిర్ర దిలీప్,తడగొండ విజయ్,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్,నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి,లంబ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

-ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. సమాచార సాంకేతికత, విద్య, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి రంగాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు సాంకేతికత, విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాది వేశారని కొనియాడారు.రాజీవ్ గాంధీ ఆశయాలను



కొనసాగిస్తూ గ్రామీణాభివృద్ధి, సామాజిక సమానత్వం, యువత సాధికారత, ప్రజాస్వామ్య బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, వెల్మ బలరాం రెడ్డి, బండారి శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, ఆకుల విష్ణు, పూసాల తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, వెంకటరమణ, దీకొండ మహేందర్, సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మోడల్ స్కూల్‌లో ఫ్రెషర్స్ పార్టీని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. కళాశాలలో విద్యార్థులు ఎలా మెలగాలి, విద్యతో పాటు క్రమశిక్షణకు ఎలా ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాలను సీనియర్లు జూనియర్లకు వివరించారు.అనంతరం విద్యార్థులు కేరింతలతో ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు చేస్తూ సందడి చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి , ఉపాధ్యాయులు కలిసి టి జి ఎం ఎస్ పెగడపల్లి స్టూడెంట్ హబ్ డిజిటల్ వేదికను ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులకు అభ్యాసం మరింత సులభంగా, సమర్థవంతంగా, అందరికీ అందుబాటులో ఉండేలా ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఫ్రెషర్స్ పార్టీని విజయవంతం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి

బోయిన్ పల్లి ప్రభాత వార్త రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా లక్ష ఇరువై వేల రూపాయలు ఉందని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా గాని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో విషయంలో పార దర్శకత పాటించడం లేదని త్రీ మెన్ కమిటీలో తమకు నచ్చిన వారికి మాత్రమే ఇస్తున్నారని ఇలా ఇండ్లు ఇవ్వడ మేంటని మండిపడ్డారు.

చందుర్తిలో మాజీ ప్రధాని
రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

చందుర్తి: ప్రభాతవార్త:

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గురువారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న వయసు లోనే దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ శాస్త్రసాంకేతిక శాటిలైట్, డిజిటల్ ప్రవేశించారని, 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారని,స్వభావంతో యవతకు హక్కు కల్పించారని అయన మార్గదర్శకాలతో ముందుకుసాగాలి పిలుపునిచ్చారు. దేశ, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన రాజీవ్ గాంధీ ని కుట్రతో ఉగ్రవాదులు దారుణంగా హత్య చేరారని అయన భౌతికంగా లేకున్నా ఆయన ఆశయ సాధనాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కుముకుంద రెడ్డి,యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి న్యాత నవీన్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్, నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి, దారం రామచంద్రం, సంతపురి బాల్ రెడ్డి, ఎదురుగట్ల అజయ్ కుమార్, నేతికుంట జలపతి, గసికంటి ప్రభాకర్,ధర్మపురి శ్రీనివాస్, భీమరాజ్ కనకరాజు. పసుల ప్రణయ్. పట్టిమల రవి. లాండే సత్యం. తిరుపతి, గంట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

బుగ్గారం మండల కేంద్రంలో ఘనంగా
రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి (సద్భావన దివస్) వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.భారతదేశాన్ని సాంకేతిక రంగానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో కంప్యూటర్, టెలికాం విప్లవాన్ని తీసుకువచ్చి, నేటి యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా పునాది వేసిన విజేత ఆయనేనని గుర్తుచేశారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతకు రాజకీయ ప్రాధాన్యత పెంచారని, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాలు బదిలీ చేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, ఓయూ జేఏసీ నాయకులు కండ్లె మదన్,మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు బీర్పూర్ తిరుపతి, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, శేఖల్ల సర్పంచ్ పర్సా రమేష్, బుగ్గారం ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, సిరికొండ ఉప సర్పంచ్ గజ్జెల విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్, బుగ్గారం మండల జనరల్ సెక్రటరీ బత్తుల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంతడ్పుల చారి, గ్రామ శాఖ అధ్యక్షులు కోడిమ్యాల రాజన్న, నంది తిరుపతి, రెంటం శ్రీధర్,ఠాకుర్ సుధీర్ సింగ్, బండారి మహేష్, కుంట మహేష్, కస్తూరి మల్లేష్ సమిత్,ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఆయిల్‌పామ్ గెలల కోతలు

తోటను సందర్శించిన జిల్లా ఉద్యాన అధికారి లత

గొల్లపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త): మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో రైతు ఓరుగంటి రమణరావు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను జిల్లా ఉద్యాన అధికారి కట్ట లత గురువారం తోటను సందర్శించి సాగు విధానం, తోట నిర్వహణ, దిగుబడి వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి లత మాట్లాడుతూ.. జిల్లాలో ఆయిల్‌పామ్ గెలల కోతలు ప్రారంభమయ్యాయని, గెలల విక్రయానికి సంబంధించిన నగదు రైతుల ఖాతాల్లో జమ అవుతోందని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు ముందుకు రావాలని సూచించారు.అనంతరం ఎక్సెల్ అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధులు చాప్ కట్టర్ ద్వారా ఆయిల్‌పామ్ మట్టలను చిన్న ముక్కలుగా చేసే యంత్రాన్ని ప్రదర్శించారు. మట్టలను చిన్న ముక్కలుగా చేయడం ద్వారా రైతులకు పని భారం తగ్గడంతో పాటు, వాటిని చెట్ల మొదళ్ల వద్ద మల్చింగ్‌గా ఉపయోగించడం వల్ల నేలలో సేంద్రియ కార్బన్ పెరిగి భూసారం మెరుగుపడుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి అర్చన, ఉద్యాన విస్తీర్ణ అధికారులు వంశీకృష్ణ, అన్వేష్, ఇంజనీర్ సాయికృష్ణ, విద్యుత్ శాఖ ఏడీఈ వరుణ్‌కుమార్, రైతులు దామోదర్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆగస్టు 21న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, గురువారం పరిశీలించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పర్యటనలోని ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.శంకుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లుమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు ధరూర్ క్యాంప్‌కు చేరుకుని నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు.శంకుస్థాపన కార్యక్రమాలు నిర్ణీత సమయానికి సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధం, బారికేడింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖికి అన్ని ఏర్పాట్లు చేయాలిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, కాలనీలో పారిశుద్ధం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లబ్ధిదారులతో మంత్రి నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరు కావాలిజగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని మంత్రి సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, నిర్మాణ దశలు, పెండింగ్ అంశాలు, రెవెన్యూ సమస్యలు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.మంత్రి అడిగే వివరాలను వెంటనే అందించే విధంగా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని, అసంపూర్ణ సమాచారం లేదా ఆలస్యానికి అవకాశం లేకుండా ముందస్తుగా అన్ని వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలిమంత్రి పర్యటనలో ప్రతి కార్యక్రమం విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కార్యక్రమాల నిర్వహణలో చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తో నిర్వహించే గృహ ప్రవేశాల కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పలు కాలనీలు పరిశీలనకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, సంబంధిత అధికారులు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:



జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గురువారం కలెక్టర్ చాంబర్‌లో గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 407 మందికి ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వారికి వెంటనే ప్రొసీడింగ్‌లు అందించి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 1,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన ప్రతిపాదనలను ఇందిరమ్మ కమిటీల ద్వారా వెంటనే పంపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.అదేవిధంగా పైకప్పు మార్పిడి (రూఫ్ రీప్లేస్‌మెంట్) కోసం ప్రతి నియోజకవర్గం నుంచి 500 మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూఫ్ రీప్లేస్‌మెంట్ కోసం ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించను న్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, గృహ నిర్మాణ శాఖ పీడీ గంగారం, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పారిశుధ్య నిర్వహణకు పకడ్బందీ చర్యలు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పట్టణ పారిశుద్ధ నిర్వహణపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదే విధంగా మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం మంథని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులకు అవసరమైన వాహనాలు, ఇతర సౌకర్యాల కోసం తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. పాత సీసీ రోడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో పారిశుద్ధం, మౌలిక వసతుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

-రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



భారతదేశానికి మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో రాజీవ్ గాంధీ హయాంలోనే సాంకేతి పరంగా విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని, పేదవారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు.యువతను ప్రోత్సహిస్తూ, దేశ భవిష్యత్తుకు పునాది వేశారని, ఆయన చేసిన సేవలు దేశ ప్రజలు మర్చిపోలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ , మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఓటరు నష్టపోకుండా చూడాలి

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



స్పెషల్ ఇంటెన్సివ్స్ రివిజన్ (సర్) రెండు లో భాగంగా అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు.గంగాధర మండలం మధురానగర్ లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తలకు నిర్వహించిన సర్ రెండవ విడత ప్రక్రియ శిక్షణ శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బూతు లెవల్ ఏజెంట్స్ ను ఉద్దేశించి సర్ రెండు లో భాగంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రక్షాళన జరిగినట్లు తెలిపారు. స్థానికంగా లేనివారు, మరణించిన వారు, రెండు చోట్ల ఓటు హక్కు ఉన్నవారి సార్ లో గుర్తించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా అర్హత ఉండి ఓటరు జాబితాలో పేరు లేని వారిని గుర్తించి, వారికి తిరిగి ఓటు హక్కు కల్పించేలా కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్స్ కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు, పక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ వెంకటరమణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, నాలుగు మండల్లా మండల అధ్యక్షులు,జవ్వాజి హరీష్, మంత్రి మహేందర్,కొమనబోయిన సునీల్ యాదవ్,సింగల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,కోల రమేష్, సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ కూస రవీందర్ , బి ఎల్ ఓ ఏజెంట్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అబ్దుల్ కరీం

నాలుగో మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నిక

కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటాలు

కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నాలుగో మహాసభల్లో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అబ్దుల్ కరీం ఎన్నికయ్యారు. సుల్తానాబాద్ కేంద్రంగా బుధవారం నిర్వహించిన మహాసభకు ముందు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలపై కార్మికులు సంఘటితంగా పోరాడాలని, కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత, ఉపాధి హామీ పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని అన్నారు.దేశంలో కార్మిక చట్టాల్లో చోటుచేసుకుంటున్న మార్పుల నేపథ్యంలో కార్మిక హక్కుల పరిరక్షణకు ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో అబ్దుల్ కరీంను జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికుల ప్రాణాలు కాపాడండి

సింగరేణి యాజమాన్యానికి టీబీజీకేఎస్ వినతి

పనిముట్లు లేకుండా విధులు ఎలా?

భద్రతపై నిరక్ష్యం తగదు : మాదాసి రామమూర్తి

గుర్తింపు సంఘాలు స్పందించాలి



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి గనుల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రతను యాజమాన్యం ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి డిమాండ్ చేశారు. కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు, పనిముట్లు సకాలంలో అందించకుండా విధులు నిర్వహించే పరిస్థితి కల్పించడం ప్రమాదాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆర్జీ1 ఏరియా యాజమాన్యానికి టీబీజీకేఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.గనుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని, అయితే వారికి అవసరమైన పరికరాలు అందుబాటులో లేకపోతే ఉత్పత్తి కంటే ముందుగా వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని రామమూర్తి అన్నారు. సింగరేణి సంస్థకు భారీ ఆదాయం వస్తున్నప్పటికీ కార్మికుల భద్రతకు అవసరమైన పరికరాల విషయంలో కొరత ఉండటం ఆందోళనకరమన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురన్న, ఆర్జీ1 ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, బ్రాంచ్ కమిటీ నాయకులు కొండ్ర అంజన్న, దూట శేషగిరి, దేవేందర్, నరేష్, మాసాడి సాయికుమార్, ఫిట్ కార్యదర్శులు మురళి, తిరుపతి, లక్ష్మణ్, పులిపాక శంకర్, జనగామ మల్లేష్, రవీందర్, సంపత్, రాజు, భాస్కర్, మల్లారెడ్డి, మధు, రాకేష్, అనురాజ్, కుమార్, చంద్రయ్య తదితరులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాముడు వెంకటేష్

ఓదెల,ప్రభాతవార్త:



ఏఐటియుసి పెద్దపల్లి జిల్లా 4వ మహాసభను సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఓదెల మండల కేంద్రానికి చెందిన హమాలి కార్మిక సంఘం నాయకులు రామడుగు వెంకటేష్ ను పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమితులైనట్టు తెలిపారు ఈ సందర్భంగా రామడుగు వెంకటేష్ మాట్లాడుతూ ఏఐటియుసి అనుబంధ సంఘం లో పనిచేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని కార్మికుల హక్కుల కొరకు గతంలో ఎన్నో పోరాటాలు చేశామని ఇప్పుడు కూడా కార్మికుల కోసం వారి హక్కుల కోసం పోరాటం చేస్తూ సంఘాన్ని అభివృద్ధి కొరకు పాటుపడతానని వెంకటేష్ తెలిపారు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

సెప్టెంబర్ 3న క్రీడా ఎంపికలు

జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్

ఆగస్టు 31వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని పిలుపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 202627లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎంపిక పోటీల వివరాలను వెల్లడించారు. ఈ జిల్లా స్థాయి క్రీడా ఎంపికలను సెప్టెంబర్ 3న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన మహిళా, పురుష ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ పోటీలలో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, క్యారమ్స్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెస్లింగ్, బెస్ట్ ఫిజిక్, యోగా, ఖోఖో అంశాల్లో పురుషులు, మహిళల విభాగాల వారీగా ఎంపికలు ఉంటాయని వివరించారు. ఎంపిక పోటీల్లో పాల్గొనగోరే ఉద్యోగులు తమ ఆధార్ కార్డు, ఉద్యోగ గుర్తింపు కార్డు జిరాక్స్ ప్రతులతో ఆగస్టు 31వ తేదీలోగా పెద్దపల్లిలోని సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయం, మొదటి అంతస్తు, గది నంబర్ 232లోని జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. జిల్లా స్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు హైదరాబాద్‌లోని వేర్వేరు క్రీడా మైదానాలలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహిస్తారని తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే ఉద్యోగులకు ఎలాంటి ప్రయాణ భత్యం చెల్లించబడదని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం 9963960063 ఫోన్ నంబరులో సంప్రదించాల్సారు.

డిజిటల్ పంట సర్వేపై రైతులకు అవగాహన.

ఓదెల,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ పంట సర్వేపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం గుండ్లపల్లి రైతు వేదికలో నిర్వహించారు వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సర్వేయర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని రైతులు వీక్షి ంచారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి క్షేత్రస్థాయి సర్వేయర్‌ను నియమించినట్లు తెలిపారు.సర్వేయర్ గ్రామానికి వచ్చినప్పుడు ప్రతి రెవెన్యూ సబ్ డివిజన్ సర్వే నంబర్‌లో సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. సర్వేయర్ సంబంధిత సర్వే నంబర్ సబ్ డివిజన్ పరిధిలో 20 మీటర్లలోపు చేరినప్పుడు మాత్రమే పంట వివరాలను ఆన్‌లైన్‌లో డిజిటల్‌గా నమోదు చేసే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ ఏడాది ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్‌లో సాగు చేస్తున్న ప్రతి పంటను సర్వే చేయనున్నట్లు తెలిపారు.కాబట్టి రైతులు తమకు సంబంధించిన ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్‌లోని పంట వివరాలను సర్వేయర్ వద్ద తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు.డిజిటల్ పంట సర్వేలో పంట వివరాలు నమోదు కాని రైతులకు భవిష్యత్‌లో పంటల కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని దీనిని రైతులు సద్వినియోగం ఏవో భాస్కర్ తెలి

విత్తన కంపెనీ మోసంపై చర్యలు తీసుకుని పరిహారం ఇప్పించాలి

ఉషన్నపల్లి కౌలు రైతు ముస్క బుచ్చయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: పంట నష్టపరిహారం కింద ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించి డయాల్ సీడ్స్ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని కాల్వశ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లికి చెందిన కౌలు రైతు ముస్క బుచ్చయ్య వేడుకున్నారు. ఉషన్నపల్లి పరిధిలోని సర్వే నంబర్ 947లో 8 ఎకరాలు కౌలుకు తీసుకుని డయాల్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు జి.ఎం. తిరుపతి, రాజ్‌కుమార్ సమక్షంలో ఆడమగ వరి విత్తనాలు సాగు చేసినట్లు తెలిపారు. కంపెనీ ఏజెంట్ శివ మంచి దిగుబడి వస్తుందని హామీ ఇవ్వడంతో పంట సాగు చేయగా పూత దశలో మగ పుష్పాల నుంచి పుప్పొడి రాక దిగుబడి దెబ్బతిన్నదని పేర్కొన్నారు.

మరణ ధృవీకరణ పత్రం అందజేసిన సర్పంచ్

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గడ్డం గురవయ్య కుటుంబ సభ్యులను సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ పరామర్శించారు. అనంతరం గురవయ్య కుటుంబ సభ్యులకు మరణ ధృవీకరణ పత్రాన్ని స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా మృతుని కుమారుడు కుమార్ మాట్లాడుతూ తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్న తమ కుటుంబాన్ని సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, పాలకవర్గ సభ్యులతో కలిసి పరామర్శించడం ఎంతో ఆత్మీయంగా అనిపించిందన్నారు. అంతేకాకుండా సర్పంచ్ స్వయంగా ఇంటికి వచ్చి మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేయడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను సకాలంలో అందించేందుకు పాలకవర్గం కృషి చేస్తోందని ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ తెలిపారు అలాగే మరణించిన బాధలోనూ నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన గురువయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి అవయవ శరీర దానంపై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ అభినందన పత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండ్ర లక్ష్మణ్, డాక్టర్ బిష్మాచారి, డాక్టర్ వేణు, గడ్డం సురేష్, మహేష్, మృతుని కుమారుడు కుమార్, కుమార్తెలు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్జీఓస్ ఎల్లప్పుడూ సిద్ధం

ఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకరన్న

ల్యాబ్ టెక్నిషియన్స్ అసోసియేషన్ నాయకులతో సమావేశం,

మర్యాదపూర్వక సన్మానం



పెద్దపల్లి, ప్రభాతవార్త:ఉద్యోగులకు వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించడంలో టిఎన్జీఓస్ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రతి ఉద్యోగికి తమ మద్దతు ఉంటుందని టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకరన్న, జిల్లా కార్యదర్శి ఐరెడ్డి సందీప్ రెడ్డి భరోసా ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా ల్యాబ్ టెక్నిషియన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు గురువారం టిఎన్జీఓస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వీరగొని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బొంకూరి శంకరన్నను, ఐరెడ్డి సందీప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నిషియన్లు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను సంఘం నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ల్యాబ్ టెక్నిషియన్ల సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్న బొంకూరి శంకరన్న, వారి సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ, ప్రతి ఉద్యోగికి మేమున్నామని ధైర్యం కల్పించడం పెద్దపల్లి జిల్లా ఉద్యోగులకు లభించిన వరమని ల్యాబ్ టెక్నిషియన్ల సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్స్ జిల్లా అధ్యక్షుడు ఊర కృష్ణ కుమార్, కార్యదర్శి సిద్ధ మధు, సంఘ బాధ్యులు పిట్టల శ్రీనివాస్, సంపత్ రెడ్డి, సుజావుద్దీన్, పలువురు ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు.

వైద్య సేవల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన 40 మంది వైద్య సిబ్బందిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైద్యులతో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందుబాటు పెరిగి, రోగులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశముందని తెలిపారు.నియమితులైన వారిలో ఒక ప్రొఫెసర్, 17 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ముగ్గురు సీనియర్ రెసిడెంట్లు, 19 మంది ట్యూటర్లు ఉన్నారు. సైకియాట్రీ విభాగంలో డా. పవన్‌కుమార్‌ను ప్రొఫెసర్‌గా నియమించారు. ఫోరెన్సిక్ మెడిసిన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, ఎమర్జెన్సీ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఓబీజీవై, యూరాలజీ, బయోకెమిస్ట్రీ, ఆప్తాల్మాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ తదితర విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించారు. అలాగే ఎమర్జెన్సీ మెడిసిన్, పీడియాట్రిక్స్ విభాగాల్లో అసోసియేట్ ప్రొఫెసర్లను నియమించారు.ముగ్గురు సీనియర్ రెసిడెంట్లతో పాటు అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల్లో ట్యూటర్లను నియమించడం ద్వారా వైద్య విద్య, వైద్య సేవలు మరింత మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు.గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు ప్రధాన వైద్య కేంద్రంగా సేవలందిస్తోందని, వైద్యులు, సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నియామకాలు చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా వైద్యులు సేవాభావంతో పనిచేయాలని, ప్రతి రోగికి సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ నియామకాలతో అత్యవసర సేవలు, ప్రత్యేక వైద్య విభాగాలు, వైద్య విద్యా బోధన వ్యవస్థ మరింత బలోపేతం కానున్నట్లు వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

చీకటి గనుల్లో శ్రమించిన వారికి.

వెలుగులేని పెన్షన్

రిటైర్డ్ బొగ్గు కార్మికులకు రూ.20 వేల కనీస పెన్షన్ ఇవ్వాలి
40 శాతం పెన్షన్, డీఏ అమలు చేయాలి
వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్
కేంద్రం చట్టాన్ని సవరించాలని ఐఎన్‌టీయూసీ,
రిటైర్డ్ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

గోదావరిఖని, ప్రభాతవార్త: దేశానికి



విద్యుత్, ఇంధన వెలుగులు అందించేందుకు చీకటి గనుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన రిటైర్డ్ బొగ్గు గని కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లు అలముకున్నాయని ఐఎన్‌టీయూసీ ఉభయ తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షుడు గుమ్మడి కుమారస్వామి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బొగ్గు గనుల పింఛను పథకం1998లోని 22వ నిబంధన ప్రకారం ప్రతి మూడేళ్లకోసారి యాక్చువరీ ద్వారా పెన్షన్ నిధిని మదింపు చేసి సమీక్షి ంచాల్సి ఉందని వారు తెలిపారు. అయితే పెన్షన్ పథకం అమల్లోకి వచ్చి దాదాపు మూడు దశాబ్దాలు గడుస్తున్నా పెన్షన్ పెంపుపై సమగ్ర సమీక్ష జరగకపోవడం దారుణమన్నారు. 30 ఏళ్ల పెన్షన్ సర్వీసుకు సగటు వేతనంలో 25 శాతం చొప్పున పెన్షన్ లెక్కించే విధానం అమల్లో ఉందని అధికారిక పథకంలోనూ ఉంది.వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులుధరలు రోజురోజుకూ పెరుగుతున్నా రిటైర్డ్ కార్మికుల పెన్షన్ మాత్రం అదే స్థాయిలో ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్న సమయంలో వైద్య ఖర్చులు భరించలేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీస పెన్షన్‌ను రూ.20 వేలకు పెంచి, పెన్షన్ శాతాన్ని 40కి నిర్ణయించడంతోపాటు పనిచేస్తున్న ఉద్యోగులకు మాదిరిగానే రిటైర్డ్ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ) వర్తింపజేయాలని కోరారు.

ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా శాంతి ర్యాలీ

రామగిరి ప్రభాతవార్త



నల్గొండ జిల్లా నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న రూపా రెడ్డి హత్య ను నిరసిస్తూ రామగిరి మండల కేంద్రంలోని సెంటన రీకాలనీలో గురువారం కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కొవ్వొత్తుల చే శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ర్యాలీ పాఠశాల నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా మార్కెట్ చౌరస్తా వరకు చేరుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రిన్సిపల్ రూప రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చందువట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూసమాజానికి దిశా నిర్దేశం చేసి బావి భారత పౌరలను దేశానికి అందించే కఠినమైన గురుతర బాధ్యతను మోసే గురువులకు నేటి సమాజములో అడుగడున అవమానాలే అయినా భరిస్తూ సమాజహితమే తమ సంతోషంగా జీవిస్తున్న గురువుల యొక్క జీవితాలు బుగ్గిపాలవుతున్న సంఘటనలు అనేకం అందులోనే జరిగిన మరో దారుణం నల్గొండ జిల్లా నాగార్జున స్కూల్ లో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న రూప రెడ్డి హత్య ఉదంతం, పిల్లలకు విద్య బుద్దులు నేర్పే క్రమంలో గట్టిగ మందలించిన రూపరెడ్డి పై అదే పాఠశాలలో చదివే 10 వ తరగతి విద్యార్థులే దాడి చేసి ఆమెను దారుణంగా హత్య చేయడం దిగభ్రాంతికార సంఘటన అని సమాజంలో గురువు పాత్రను మరోసారి అవహేళన చేసినట్టు ఉందని పలువురు మేధావులు వాపోతున్నారని, ఇలాంటి సంఘటనలు భవిషత్తులో జరగకుండా ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలకు గురువు యొక్క ప్రాముఖ్యత, గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రతి వ్యక్తి ఈలాంటి సంఘటనలు ఖండిచాలని కోరుతూ రూప రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం కిచెన్ గార్డెనింగ్‌పై అవగాహన

మంథని రూరల్ ప్రభాత వార్త : నూనె గింజల సాగు ప్రకృతి వ్యవసాయం కిచెన్ గార్డెన్ పై గురువారం రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సూరయ్య పల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏ డి ఏ అంజనీ మిశ్రా, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్.వినోద్ , వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించాలని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ నూనె గింజల సాగు,కిచెన్ గార్డెన్ మీద రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. కేవీకే శాస్రవేత డాక్టర్ వినోద్, కూరగాయల విస్తీర్ణం పెంచాలని మీద అలాగే పప్పు దినుసుల పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలు రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం లోని పన్నూరు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును రామగిరి ఎంపీడీవో బద్రి శైలజ రాణి గురువారం ఆకస్మికముగా తనిఖీ చేశారు.హాస్టల్ లో తరగతి గదులు, వసతి గదులు, టాయిలెట్స్, స్టోర్ రూమ్, కిచెన్ మరియు డైనింగ్ హాల్ పరిశీలించి కిచెన్ పరిసరాలను, డైనింగ్ హాల్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మరియూ వారికి కేటాయించిన భోజన విరామం లోనే పిల్లలకు భోజనాలు వడ్డించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చిందం మహేష్ పంచాయతీ కార్యదర్శి ప్రేమలత పాల్గొన్నారు.

ఓసిపి5 భూసేకరణలో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం

సాగుదారులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలి

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం సుందిళ్ల గ్రామ శివారులో దళిత రైతులకు చెందిన భూములను సింగరేణి సంస్థ ఓసిపి5 ప్రాజెక్టు కోసం తీసుకుంటున్న నేపథ్యంలో నష్టపరిహారం, సెటిల్‌మెంట్ చెల్లింపుల ప్రక్రియపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.ఏళ్ల తరబడి భూములను స్థానికంగా ఉండి సాగు చేసుకుంటూ, పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్న రైతుల వద్ద అడంగల్, పహాణీ, పట్టాదారు పాస్‌బుక్ తదితర అధికారిక భూ రికార్డులు ఉన్నప్పటికీ, వారికి కాకుండా కేవలం భూమి వద్ద ఫొటోలు దిగిన వ్యక్తులకు లేదా వాస్తవ సాగుదారులపై స్పష్టమైన ఆధారాలు లేని వారికి నష్టపరిహారం చెల్లిస్తున్నారనీ గ్రామ రైతులు ఆరోపణలు చేస్తున్నారు. ఇది నిజమైన రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా వారి జీవనాధారాన్ని దెబ్బతీసే చర్యగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై అర్ జి1 లలిత్ కుమార్ కు పలుమార్లు విన్నవించినప్పికీ సమస్య పరిష్కారం కాలేదని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అలగే "మా భూములను తీసుకుంటూ, మా హక్కులను గుర్తించకుండా నష్టపరిహారం ఎలా చెల్లిస్తారు?" అని బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారిక భూ రికార్డులు, సాగు ఆధారాలు ఉన్న రైతులను పక్కనపెట్టి ఇతరులకు చెల్లింపులు జరిగితే అది మరింత అన్యాయానికి దారితీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

ముత్తారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు
పోతుపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త: మహిళలను కోటీశ్వరులను చేస్తానని అసెంబ్లీ



ఎన్నికల హామీలలో పెద్ద ఎత్తున ప్రచారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుతం పేదలకు అందుతున్న కళ్యాణలక్షి ్మ పథకాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్నుతున్నారని ముత్తారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్షి ్మ, షాదీముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టి పేదింటి ఆడబిడ్డల పెళ్లి సమయంలో తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా లక్ష రూపాయల చెక్కులను నేరుగా అందించారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణలక్షి ్మ, షాదీముబారక్ పథకాల కింద పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి సమయంలో లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని, రైతుబంధు కింద ఎకరాకు 12,000 రూపాయలు ఇస్తామని, రైతుబీమా అమలు చేస్తామని, మహిళలకు ప్రతి నెలా 2500 రూపాయలు ఇస్తామని, విద్యార్థినులకు స్కూటీలు, యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అవన్నీ తుంగలో తొక్కి ప్రజలను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మోసగాడని, అలాగే మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి మాటలతో మాయ చేసే మంత్రి శ్రీధర్ బాబు మాయల ఫకీరని తీవ్రంగా ఎద్దేవా చేశారు. రాజీవ్ యువ వికాసం పేరిట ఆన్ లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి యువతను నిలువునా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతులకు రైతుభరోసా, వృద్ధులకు, వితంతువులకు ప్రతి నెలా 4000 రూపాయల పెన్షన్, వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇస్తామని ఆశచూపి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలన్నింటికీ పంగనామాలు పెట్టారని ఆరోపించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడం సిగ్గుచేటని, ఇప్పటికైనా కళ్యాణలక్షి ్మ, షాదీముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగిస్తూ నిలిచిపోయిన లబ్ధిదారుల నిధులను వెంటనే మంజూరు చేసి చెక్కులు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షూస్, బ్యాగుల పంపిణీ



ముత్తారం, ప్రభాతవార్త: సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షూస్, బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా వారి చదువుపై మరింత ఆసక్తి పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, లైబ్రేరియన్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



పట్టణ కేంద్రంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిలుకమారి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ... వైద్య వృత్తిలో ఉంటూ కాట్రపల్లి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్‌గా, పద్మశాలి సంఘం తరఫున ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు, బీసీ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్న శ్రీనివాస్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు శ్రీకాంత్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, పాత్రికేయులు శివమణి, నాయకులు కోడూరి శ్రీనివాస్, పబ్బ తిరుపతి, డాక్టర్ సంగెం ఐలయ్య, కందుకూరి భాస్కర్, మంచికట్ల కమలాకర్, రాజు, బొంగోని చంద్రమౌళి, ఆకుల సదానందం, మునీందర్, శ్రీనివాస్, ఉమాశంకర్, సాయి, శ్రావణ్, బొంగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూపా రెడ్డి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

నల్గొండ జిల్లాలో కొండ మల్లెపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డినీ అదే పాఠశాలకు చెందిన విద్యార్థులు డే స్కాలర్ గా మార్చారని ప్రిన్సిపాల్ పై కక్ష ్యగట్టిన బాలురు 27 కత్తి పొట్లతో దారుణ హత్య చేశారు.ఈ సంఘటనకు నిరసనగా గురువారం.ముస్తాబాద్ మండల కేంద్రములోనీ తెలంగాణ తల్లి వద్ద మండలములోని రాఘవేంద్ర,శ్రీవాణి పబ్లిక్, మహర్షి,నవజ్యోతి,శ్రీవాణి,బాలమిత్ర,ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా శ్రీవాణి పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని,దోషులను కఠినంగా శిక్షి ంచాలని,ఉపాధ్యాయులకు ఇలాంటి దుండగుల నుండి రక్షణ కల్పించాలనీ కోరారు.



ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త;



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుక గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో గణంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించి,స్వీట్లు ,పండ్లు పంపిణీ చేశారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు హుస్సేన్,సీనియర్ నేత గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిన్న వయసులో నే దేశ ప్రధాని భాద్యతలు చేపట్టి అనేక సంస్కరణలు అమలు చేసి,బడుగు , బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనదేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శులు వావిలీల సత్యనారాయణ,జగదీశ్వర్ రెడ్డి ప్యాక్ డైరెక్టర్లు సమ్మిరెడ్డి,శ్రీపతి రెడ్డి,ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,ఎల్లా రెడ్డి, పంజాల అనూష సతీష్,నేతలు రాపర్తి రవి,చేపూరి రాజు , నల్ల కొండాల్ రెడ్డి, మోటము శ్రీనివాస్, గుంట రవీందర్,మిరియాల సమ్మిరెడ్డి,నాగిడి రాంరెడ్డి,గాజుల శ్రీనివాస్,బొక్కా రావు,మేకల రవీందర్ రెడ్డి,అందే కుమార్ తో వివిధ గ్రామాల నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరులో గ్రామ గ్రంథాలయం పునఃప్రారంభం

యువత చదువుకోసం ఉపయోగపడే పుస్తకాలతో సిద్ధం



కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో మూతపడి ఉన్న గ్రామ గ్రంథాలయాన్ని బుధవారం ఘనంగా పునఃప్రారంభించారు.గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ ఆధ్వర్యంలో, రిటైర్డ్ ఎంఈఓ అంకతి జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి గ్రంథాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ "గ్రామంలోని విద్యార్థులు, యువత చదువుకునేందుకు వీలుగా ఈ గ్రంథాలయాన్ని తిరిగి అందుబాటులోకి తెచ్చాం. రాబోయే రోజుల్లో వచ్చే వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల నోటిఫికేషన్లకు ప్రిపేర్ అయ్యే యువతను దృష్టిలో ఉంచుకొని పోటీ పరీక్షల పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ పుస్తకాలను ఇక్కడ అందుబాటులో ఉంచాం" అని తెలిపారు.ప్రస్తుతం ఉన్న పుస్తకాలతో పాటు, యువత అవసరాన్ని బట్టి మరిన్ని కొత్త పుస్తకాలను కూడా తెప్పించేందుకు ప్రణాళిక ఉందని సర్పంచ్ చెప్పారు. రిటైర్డ్ ఎంఈఓ అంకతి జనార్ధన్ మాట్లాడుతూ "పుస్తకాలు చదవడమే విజయానికి తొలి మెట్టు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని గూడూరు యువత కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉద్యోగాలు సాధించాలి. మీరు ఉద్యోగాలు పొంది గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు, గ్రామ అభివృద్ధిలో కూడా భాగస్వాములు కావాలి" అని యువతకు పిలుపునిచ్చారు.గ్రామ గ్రంథాలయం నిర్వహణకు, అభివృద్ధికి అవసరమైన సహాయం ఎప్పుడూ అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని గ్రామ ఉద్యోగులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, గ్రామ కార్యదర్శి స్వప్న రెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నపోయిన తిరుపతి, ఉపాధ్యాయులు పాక కుమార స్వామి,పోస్టుమాస్టర్ జక్కు రజినీకాంత్,రిటైర్డ్ ఉపాధ్యాయులు పిల్లల జయప్రకాష్, అంకతి సదానందం, అచ్చి మరళి,గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో కస్టమర్ లకు అవగాహన కార్యక్రమం

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో కస్టమర్లకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం బ్రాంచ్ మేనేజర్ హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకింగ్ సేవలు, ఖాతాల నిర్వహణ, సైబర్ నేరాల నివారణ, ఏటీఎం కార్డు వినియోగం, వివిధ రకాల రుణాలు, గోల్డ్ లోన్లపై ఖాతాదారులకు వివరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ, పాస్‌వర్డ్, సీవీవీ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని అధికారులు సూచించారు. బ్యాంకు అధికారులు ఫోన్ ద్వారా ఓటీపీ, పిన్ లేదా పాస్‌వర్డ్ అడగరని, అలాంటి కాల్స్ వస్తే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం, గుర్తుతెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, బ్యాంకింగ్ వివరాలను తెలియని వ్యక్తులతో పంచుకోవడం వల్ల సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఖాతాల భద్రతపై ప్రత్యేక సూచనలు ఖాతాదారులు తమ మొబైల్ నంబర్‌ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసుకుని లావాదేవీలకు సంబంధించిన సందేశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఖాతాలో అనుమానాస్పద లావాదేవీ గుర్తించిన వెంటనే బ్యాంకును సంప్రదించాలని తెలిపారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వినియోగించే సమయంలో బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని, వాటిని ఇతరులతో పంచుకోకూడదని వివరించారు. ఏటీఎం కార్డు వినియోగంలో జాగ్రత్తలు ఏటీఎం కేంద్రాల్లో నగదు తీసుకునే సమయంలో ఇతర వ్యక్తుల సహాయం తీసుకోవద్దని, పిన్ నమోదు చేసే సమయంలో ఇతరులకు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు బిఎస్పీ పూర్తి మద్దతు

ఐదో రోజుకు చేరిన నిరసన దీక్ష...

నల్ల బెలూన్లు ఎగరేసి జర్నలిస్టుల వినూత్న నిరసన



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం సాగుతున్న న్యాయపోరాటం, సామాజిక ఉద్యమానికి బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన శాంతియుత నిరసన దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్, బిఎస్పీ నాయకులు, ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ... హక్కుల సాధనకు ఐక్య పోరాటమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. 'చలి చీమలు ఏకమై పెద్ద పామును సైతం అంతమొందించినట్లుగా' జర్నలిస్టులంతా ఏకతాటిపై నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల నిరంతర ప్రజాసేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ఈ ప్లాట్లను మంజూరు చేసిందని, ఇవి ఏ ఒక్క రాజకీయ పార్టీయో ఇచ్చినవి కావని గుర్తు చేశారు. రాజకీయ వైషమ్యాలు ఏవైనా ఉంటే ఎన్నికల బరిలో తేల్చుకోవాలే తప్ప, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తి, పాలకుల దృష్టికి తీసుకెళ్లే కలాలే నేడు తమ కనీస హక్కుల కోసం రోడ్డెక్కి దీక్షలు చేయాల్సి రావడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలపై స్పందించని నాయకులు, రాజకీయ పార్టీల వార్తలను పూర్తిగా బహిష్కరించాలని సూచించారు. జర్నలిస్టుల సహాయ నిరాకరణను ఎదుర్కొని ఏ నాయకుడూ రాజకీయంగా మనుగడ సాగించలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ కేవలం ముఖ్యమంత్రికి, అధిష్టానానికి శుభాకాంక్షలు తెలపడానికే పరిమితం కాకుండా, ఈ వివాదాన్ని సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి జర్నలిస్టుల న్యాయమైన ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కృత్రిమ ఉద్యమాలను సృష్టిస్తూ పన్నాగం పన్నుతున్నారని మండిపడ్డారు. ఇప్పల నర్సింగాపూర్, దమ్మక్కపేట గ్రామాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలు గ్రామానికి చెందినవంటూ వారిలో విషబీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాల ప్రజలు ఆయన మాయమాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

హోరెత్తిన నినాదాలు...

నల్ల బెలూన్లతో నిరసనదో రోజు నిరసనలో భాగంగా జర్నలిస్టులు ఆకాశంలోకి నల్ల బెలూన్లను ఎగురవేసి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. డప్పుచప్పుళ్లతో కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.తక్షణమే జర్నలిస్టుల స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరించుకోవాలని, "మా స్థలాలు మాకు ఇవ్వాలి... మా హక్కులు కాపాడాలి" అంటూ నినదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళాకారుల ఆటపాటలు, గేయాలు దీక్షా శిబిరంలో పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, బిఎస్పీ నాయకులు గిన్నారపు మహేందర్, వేల్పుల మల్లేష్, అంబాల ప్రభాకర్, ఇల్లందుల రమేష్, మంద సమ్మయ్య, దొడ్డ సమ్మయ్య, జేఏసి నాయకులు వేల్పుల రత్నం, చందుపట్ల జనార్ధన్, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగంపేట పరిధిలోని చేపూరి దుబ్బ తండా లో తీజ్ ఉత్సవాలు గురువారము సాయంత్రం ఘనంగా జరిగాయి. గిరిజన యువతి మహిళలు నారు మొలకలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి దైవాన్ని పూజించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఉత్సవాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి తో పాటు తండాకు కు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

పెన్షన్ దరఖాస్తులకు ఈ నెల 31 వ తేదీ గడువు

సిరిసిల్ల బ్యూరో , ఆగస్టు 20, ప్రభాతవార్త



చేయూత పెన్షన్ దరఖాస్తుల కోసం ఈ నెల 31 వ తేదీ తుది గడువు అని, దీనిపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై జిల్లాలోని ఎంపీడీఓ లు, అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.చేయూత పెన్షన్ల ప్రక్రియ, దరఖాస్తుల గడువుకు సంబంధించి దరఖాస్తుదారులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని, ఈ నెల 31 వ తేదీ పెన్షన్ దరఖాస్తులు సమర్పించేందుకు తుది గడువు అని కలెక్టర్ వెల్లడించారు. మున్సిపాలిటీలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు.వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు(తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు మొత్తం ఏడు రకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని, వారు సమర్పించిన పత్రాలు అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవా అనే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో, పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, డీపీఓ అఫ్జల్ బేగం, హార్టికల్చర్ అధికారి శరత్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుణ్ణి కలిసిన మండల నాయకులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మాజీ రాష్ట్ర అధ్యక్షులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ను గురువారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలనీ కోరారు.రాబోయే రోజుల్లో పార్టీకి మంచి రోజులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం,కరీంనగర్ పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి,ఎర్రోజు కిషన్, మండల పార్టీ కన్వీనర్ గజభీంకార్ ఎల్లోజి,తెలుగు మహిళా నాయకులు దొమ్మాటి శృతి,రేణుక,జగన్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత ఇందిరమ్మ జాబితా ఆపాలని ఫిర్యాదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల రెండవ విడత ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జాబితా ఆపాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు గురువారము ఎంపీడీవో అనుముల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. రెండో విడత ఇండ్ల కేటాయింపులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబ్బులు తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేశారని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎంపిక జాబితా నిలిపివేయాలని ఫిర్యాదులో కోరారు. సరైన లబ్ధిదారుల జాబితా ఎంపిక చేసి తెలిపేంతవరకు జాబితా ప్రకటించవద్దని ఎంపీడీవోకు చేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూడెల్లి ప్రవీణ్ కుమార్, నాయకులు బంగ్లా రాజు గౌడ్, మల్యాల రాజ్వీర్, ప్రభాకర్, శంకర్ రాజశేఖర్ నరేష్ మల్లయ్య లతో కలిసి ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు.

విద్యుత్ షాకుతో అంగన్ వాడి ఆయా మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రామోజీపేట గ్రామానికి చెందిన ఎదుల్ల ఎల్లవ్వ గురువారం విద్యుత్ షాకుతో మరణించింది.మృతురాలు ఎల్లవ్వ వైర్లపై బట్టలు ఆరేస్తున్న సమయములో విద్యుత్ షాకుకి గురి కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే లోపు మరణించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.మృతురాలు గ్రామములో అంగన్వాడీ కేంద్రములో ఆయా గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్థానిక ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాజీ ప్రధాని జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాజు,నాయకులు ఒగ్గు రమేష్, గుండ వెంకటేశం,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తీగల పుష్పలత నాగయ్య, మల్లయ్య,ఉస్మాన్, రాజు,సంజీవ్ రెడ్డి, సురేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జయంతి పురస్కరించుకొని రాజీవ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సాంకేతిక పరిజ్ఞానానికి పునాది వేసిన గొప్ప నాయకులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బంగ్లా రాజు గౌడ్, జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్, గాండ్ల బాల లక్ష్మి మ్మ, వార్డు సభ్యులు అక్కపల్లి శిరీష, నాయకులు గోపగారి లక్ష్మీ మ్మనారాయణ గౌడ్, పంతం సురేష్, అక్కపల్లి బాలయ్య, ఎడబోయిన ప్రభాకర్, శనిగరపు శంకర్, రాజశేఖర్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేర రహిత సమాజమే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యం

కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరస్థులకు త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చేయడంలో కరీంనగర్ జిల్లా పోలీస్ కోర్టు విభాగం విశేష ప్రతిభ కనబరిచింది. పకడ్బందీ దర్యాప్తు, కోర్టుల్లో తిరుగులేని సాక్ష్యాధారాల సమర్పణ ఫలితంగా జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 17 ప్రధాన కేసుల్లో న్యాయస్థానాలు నిందితులకు కఠిన జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తూ తీర్పు వెలువరించాయి.జిల్లా క్రైమ్ రివ్యూ సమావేశం సందర్భంగా, నిందితులకు శిక్షలు పడేలా తీవ్ర కృషి చేసిన కోర్టు డ్యూటీ అధికారులను,పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పోలీసు కమిషనర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

భక్తులకు మెరుగైన సేవలందిస్తూ నాణ్యమైన ప్రసాదాలు అందించాలి

వేములవాడ, ప్రభాతవార్త:



ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించడంతో పాటు నాణ్యమైన ప్రసాదాలు విక్రయించాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎల్. రమాదేవి పేర్కొన్నారు. అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలోని లడ్డు కౌంటర్‌ను ఆమె గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ప్రసాదాల తయారీ, ప్యాకింగ్, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. కౌంటర్ల వద్ద పరిశుభ్రత పాటించాలని, రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రసాదాలు కొనుగోలు చేసిన భక్తులు, చిన్నారులతో నేరుగా మాట్లాడి ప్రసాదాల నాణ్యతపై సంతృప్తి స్థాయిలను అడిగి తెలుసుకున్నారు. భక్తుల నుంచి వచ్చిన పలు సూచనలను సానుకూలంగా స్వీకరించారు.సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసిన ఈవో, విధులకు గైర్హాజరైన వారి వివరాలపై ఆరా తీశారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షి ంచేది లేదని, అలాంటి వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రసాదాల కౌంటర్ల సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉంటూ మర్యాదగా మాట్లాడాలని చెప్పారు. ఏజెన్సీ సిబ్బంది క్రమశిక్షణతో డ్రెస్ కోడ్, ఐడీ కార్డులు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, పీఆర్ఓ పెరిక శ్రీనివాస్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, నులిగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అజయ్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సన్న రకం విత్తనాలపై ఏ ఈ ఓ ల వద్ద నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి మమత



చొప్పదండి,ప్రభాతవార్త: ప్రభుత్వం సూచించిన 7సన్న వరి రకాలు బిపిటి 5204, కె ఎన్ ఎం 1638, ఆర్ ఎన్ ఆర్ 15048, కే ఎన్ ఎం 7715,డబ్ల్యు జి ఎల్44, హెచ్ ఎం టి సోనా, జైశ్రీరామ్ స్వంత విత్తనం వేసుకున్న రైతులు ఏ ఈ ఓల ద్వారా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మమత కోరారు. ఆగస్టు 21, 22 తేదీలలో చాకుంట, రాగం పేట, చొప్పదండి 24వ తేదీ అర్నకొండ, భూపాలపట్నం, గుమ్మలాపూర్, చొప్పదండి, కాట్నపల్లి, 27వ తేదీ భూపాలపట్నం, రేవెల్లి, చిట్యాలపల్లి, సాంబయ్య పల్లి, కొలిమి కుంట గ్రామాలు, 29న వెదురుగట్ట, మంగళపల్లి, పెద్ద కుర్మపల్లి, కోనేరుపల్లి గ్రామాలలో వ్యావసాయ విస్తరణ అధికారులు తమ పరిధి గ్రామంలోకి వస్తారని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన 7రకాల సన్న రకం వరి విత్తనం సాగు నమోదుకు కాంపెయిన్ చేస్తారన్నారు. కావున రైతులు తమ సొంత విత్తనం వేసుకున్న వారు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రం నింపి సంతకం చేసి తమ ఏఈఓ అందించగలరు. ఇంతకు ముందు ప్రైవేటు విత్తన డీలర్ల వద్ద నమోదు చేయించుకుని ఉంటే ఎ ఇ ఒ వద్ద నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

– వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం మెట్‌పల్లి పట్టణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బస్ డిపో చౌరస్తా వద్ద ఫౌంటెన్, రోడ్డు డివైడర్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షి ంచాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.పట్టణంలోని ప్రధాన రహదారులు, డివైడర్లు, ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ నాగేశ్వర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

